APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | గురువారం | 13 నవంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 73 | పేజీలు : 12 | వెల : 5/-



విద్యావ్యవస్థను బలోపేతం చేస్తున్నాం

2 లో..

# 51 శాతం మందికి చేదెక్కిన ఓటు!

## జూబ్లిహిల్స్ పోలింగ్‌కు సగానికి పైగా ఓటర్లు దూరం

- ఉప ఎన్నికల్లో మెజారిటీ ఓటర్లు తిరస్కరణ
- ఓటింగ్ నమోదు శాతం 48.76 మాత్రమే
- ఓటు వేయని 2 లక్షల మంది మాటేమిటి ?



(ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త) :

మనది ప్రజాస్వామ్య దేశం.ఎన్నికల్లో మెజారిటి ప్రజల తీర్పే శిరోధార్యం. ఇదే నిజమైతే తాజాగా జరిగిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో ఈ సిద్ధాంతం తిరగబడినట్లే అనుకోవాలి. ఎందుకంటే మెజారిటీ జనాలు ఎన్నికలో పోటీచేసిన అభ్యర్థులందరినీ తిరస్కరించారు. మంగళవారం జరిగిన పోలింగులో నమోదైన ఓటింగ్ శాతం 48.76 మాత్రమే. అంటే సుమారు 51శాతం ఓటర్లు ఎన్నికను తిరస్కరించారు. నియోజకవర్గంలో 4.01 లక్షల ఓటర్లుండగా ఓట్లువేసింది 1,95,548 మాత్రమే. 4.01 లక్షల ఓటర్లలో సగం అంటే 2 లక్షలమంది కూడా ఎన్నికలో పాల్గొనలేదు.మన ప్రజాస్వామ్యంలో మొత్తం ఓటర్లలో 50శాతానికి పైగా ఓట్లేసిన వారిదే విజయం అన్న సూత్రం పనికిరాదు. ఎందుకంటే ఆస్ట్రేలియా పార్లమెంటు ఎన్నికల్లో పోలైన ఓట్లలో 50శాతంకు పైగా తెచ్చుకున్న అభ్యర్థిదే గెలుపు. ఎందుకంటే పై పద్ధతి అమల్లో ఉన్న ఆస్ట్రేలియాలో ఓటర్లు కచ్చితంగా ఓటింగులో పాల్గొనాల్సిందే. కాబట్టి ఆ పద్ధతి వర్కవుటవుతుంది. కాని మనదేశంలో అలాకాదు అందరినీ ఓట్లేయమని అడుగుతున్నా వచ్చేవాళ్ళు వస్తారు లేనివాళ్లు లేదంతే. ఇపుడు విషయం ఏమిటంటే మన ప్రజాస్వామ్యంలో ఓట్లేసిన వాళ్ళల్లో మెజారిటి ఓట్లు ఎవరికి ఎక్కువ పడితే వాళ్ళదే గెలుపు. ఇపుడు జూబ్లీహిల్స్ ఉపఎన్నికనే తీసుకుంటే పోలైన 1,95,548 ఓట్లలో చెల్లేవి ఎన్ని? చెల్లని ఓట్లెన్ని? అన్నది కౌంటింగ్ రోజు తేలుతుంది. చెల్లిన ఓట్లలో మెజారిటి ఓట్లు ఎవరికైతే

మిగతా 2వ పేజీలో..



## బాస్ వచ్చి ఉంటే మరోలా ఉండేదా?

- జూబ్లీహిల్స్ ఫలితంపై ఉత్కంఠ
- బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త చర్చ
- ఎగ్జిట్ పోల్స్ అన్నీ కాంగ్రెస్‌కే మొగ్గు
- 4 నుంచి 7 శాతం లోపే మెజారిటీ అంచనాలు
- ఉపఎన్నికలో ఇంకాస్త ఎఫర్ట్ పెట్టి ఉంటే బాగుండేదన్న చర్చ
- కేసీఆర్ ప్రచారానికి వస్తే ఓటర్లపై ఆ ప్రభావం పడేదన్న అభిప్రాయం

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఎగ్జిట్ పోల్స్ అన్నీ కాంగ్రెస్‌కు పట్టం కట్టడంతో బీఆర్ ఎస్ కార్యకర్తల్లో కొత్త చర్చ జరుగు తోంది.ఎగ్జిట్ పోల్స్ అన్నీ కాంగ్రెస్ దే విజయం అని ప్రకటించినప్పటికీ. 4 నుంచి 7 శాతం లోపే మెజారిటీ ఉండొచ్చనే అంచనాలు ఉండటంతో తమ పార్టీ గెలుపుపై బీఆర్ఎస్ కార్యకర్తల్లో ఆశలు సన్నగిల్లాయి. తమ పార్టీ అధినేత కేసీఆర్ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారానికి వచ్చి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదన్న టాక్ బీఆర్ఎస్‌లో వినిపిస్తోంది. వాస్తవానికి జూబ్లీహిల్స్ ప్రజలు

మిగతా 2వ పేజీలో..



## ఢిల్లీ బాంబ్ బ్లాస్ట్ కేసులో ట్విస్ట్!

- సీన్‌లోకి మరో అనుమానిత కారు
- వరుస పేలుళ్లకు ఉగ్రవాదుల కుట్ర
- ఎర్రకోట కట్టడాలే టార్గెట్‌గా పేలుళ్లు

(ప్రత్యేకప్రతినిధి-నీలగిరివార్త)

ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనతో దేశమంతా హై అలర్ట్ ప్రకటించడానికి కారణమైంది. అసలేం జరిగిందో? అర్థం చేసుకునే లోపే పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. కాగా ఘటనలో సంచలన విషయాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. 26/11 ముంబయి దాడుల తరహాలో దేశ రాజధానిలో వరుస పేలుళ్లకు ఉగ్రవాదులు కుట్ర పన్నినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. విచారణ లోనూ ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఉగ్రవాదుల టార్గెట్

మిగతా 2వ పేజీలో..



## కాళేశ్వరం కేసులో కేసీఆర్‌కు బిగ్ రిలీఫ్!

- కేసీఆర్,హరీశ్ రావు,స్మిత సబర్వాల్‌కు హైకోర్టు నుంచి ఊరట.
- మధ్యంతర ఉత్తర్వులు పొడిగిస్తూ విచారణ జనవరి 19కి వాయిదా

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్ రావు, స్మిత సబర్వాల్‌కు హైకోర్టు నుంచి ఊరట.మధ్యంతర ఉత్తర్వులు పొడిగిస్తూ కేసు విచారణ జనవరి 19కి వాయిదా. కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాల కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో మరోసారి ఊరట దక్కింది. జస్టిస్ పీసీ ఘోష్

మిగతా 2వ పేజీలో..

## తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం

- రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా!
- మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

(ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త) :

తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం అని, ప్రకృతి వైపరీత్యాల భారిన పడ్డ రైతాంగానికి బాసటగా ఉంటాం అని రాష్ట్ర పౌరసరఫరాలు, ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మాది రైతు పక్షపాత ప్రభుత్వం అని, రైతాంగానికి ప్రభుత్వం వెన్ను దన్నుగా నిలబడుతుందన్నారు. సూర్యాపేట జిల్లా హుజూరునగర్ నియోజకవర్గ కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రాన్నీ సందర్శించి కొనుగోలు తీరుతెన్నుల్ని పరిశీలించారు. రైతుల సమస్యలు తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాల కల్పించాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు నమోదు చేసిన 48 గంటల వ్యవధిలో చెల్లింపులు జరుపాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ధాన్యం దిగుబడిలో తెలంగాణా కొత్తరికార్డ్ నెలకొల్పిందని స్వతంత్ర భారత దేశంలో ఇంతటి ఉత్పత్తి ఇదే ప్రథమం అని, ముందెన్నడూ లేని రీతిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం ఇదే ప్రప్రథమం అని ఉత్తమ్ పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ప్రజాప్రతినిధులు విధిగా బాగాస్వామ్యం కావాలని సూచించారు.



## జూబ్లీపోల్స్‌లో కోడ్ ఉల్లంఘనలు!

- పలువురు ఎమ్మెల్యేలపై కేసులు నమోదు
- రాజకీయ నేతల అనుచరులు ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు
- సంబంధిత వీడియో సాక్ష్యాల సేకరణ తరువాతే కేసులు నమోదు



(ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త) :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై హైదరాబాదు పోలీసులు గట్టి చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో నియామవళిని ఉల్లంఘించిన పలువురు ఎమ్మెల్యేలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై హైదరాబాదు పోలీసులు గట్టి చర్యలు చేపట్టారు. పోలింగ్ రోజు ఉద్రిక్త వాతావరణం నెలకొన్న నేపథ్యంలో, ప్రజాస్వామ్య ప్రక్రియకు భంగం కలిగించే ప్రయత్నాలపై పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఈ క్రమంలో అధికార, ప్రతిపక్షపార్టీలకు చెందిన కొంత మంది ప్రజా ప్రతినిధులు నియమావళిని ఉల్లంఘించినట్లు గుర్తించడంతో, వారిపై కేసులు నమోదు చేశారు. మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్రనాయక్, రాందాస్‌లపై రెండు కేసులు నమోదు చేశారు. బోరబండ పోలీస్‌స్టేషన్‌లో మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, మెతుకు ఆనంద్‌లపై ఒక కేసు నమోదైనట్లు హైదరాబాదు పోలీస్ కమిషనరేట్ అధికారిక ప్రకటించింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అంటే కేవలం ఒక సాంప్రదాయ ప్రక్రియ కాదని, అది ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదిగా ఉండే నిబంధనల సమాహారం అని తెలిపారు. ఏ వ్యక్తి, ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు, ఈ నియమాలను ఉల్లంఘిస్తే ఎన్నికల న్యాయసూత్రాలే దెబ్బతింటాయన్నారు. పోలింగ్ రోజు కొన్ని ప్రాంతాల్లో రాజకీయ నేతల అనుచరులు ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు చేశారని, కొన్ని చోట్ల పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులు ఏర్పడ్డాయని పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించిన వీడియో సాక్ష్యాలు సేకరించిన తరువాతే కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా జరగడానికి ప్రతి ఓటరు, ప్రతి కార్యకర్త సహకరించాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు కనిపించిన వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని

మిగతా 2వ పేజీలో..



## విమానాశ్రయాలకు బెదిరింపు కాల్స్

- ప్రయాణీకులలో భయాందోళనలు
- వారణాసి విమానంలో బాంబు?

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

దేశంలోని విమానయాన రంగంలో ఇటీవల వరుసగా భద్రతా బెదిరింపులు కలకలం సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో వంటి ప్రధాన విమానాలకు, విమానాశ్రయాలకు

మిగతా 2వ పేజీలో..

## దేవుళ్ల వద్ద రాజకీయాలు మంచిది కాదు!

- మంత్రులు పొంగులేటి, సీతక్క, సురేఖ, అడ్లూరి
- అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తికావాలి
- మేడారం అభివృద్ధి, మాస్టర్ ప్లాన్‌పై త్వరలో సీఎం సమీక్ష



(ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త) :

మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ డిసెంబర్ 20 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి, సీతక్క, సురేఖ, అడ్లూరి ఆదేశించారు. మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ డిసెంబర్ 20 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి, సీతక్క, సురేఖ, అడ్లూరి ఆదేశించారు. బుధవారం ములుగు జిల్లా ఎస్ తాడ్వాయి మండలం మేడారంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు మాట్లాడారు.మేడారంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై, ప్రాకారం లోపల సివిల్ పనులు,గద్దెల ఎత్తు పెంచడం, నిర్మాణం, ప్రధాన ద్వారాలు, ఆర్చ్, 4 వాచ్ టవర్లు, ప్రాకారానికి చుట్టూ సీసీ రోడ్డు పనులను సమాంతరంగా చేపట్టి నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీనికి తోడుగా

మిగతా 2వ పేజీలో..

## పోడుభూముల కుంభకోణంలో ధాన్యం బోనస్ కొట్టేసిన కేటుగాళ్లు

- 22 మంది అరెస్టు డీసీపీ అంకిత్ కుమార్ వెల్లడి
- నకిలీ రైతుల పేర్లతో 2.10 కోట్లు దోచుకున్న ముఠా బట్టబయలు
- మొత్తం రూ.1,07,84,134/- విలువైన ఆస్తులు, నగదు స్వాధీనం



(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

శాయంపేట మండలంలో పోడు భూములపై భారీ మోసం. నకిలీ రైతుల పేర్లతో కృత్రిమ పంట రికార్డులు సృష్టించి రు 2.10 కోట్లు ప్రభుత్వ నిధులు దోచుకున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో 278 ఎకరాల ప్రభుత్వ పోడు భూమిని 12 మంది నకిలీ రైతుల పేర్లతో కాజేస్తున్న 22 మంది ముఠా సభ్యులను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.1.07 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిలో ఇద్దరు వ్యవసాయ శాఖ అధికారులు కూడా ఉన్నారని డీసీపీ అంకిత్ కుమార్ తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు బెజ్జంకి శ్రీనివాస్ రబీ సీజన్ సమయంలో బండ లలితతో పరిచయం ఏర్పరచుకొని, ఆమెతో పాటు ట్యాబ్ ఆపరేటర్ చరణ్ సింగ్ సహకారంతో నకిలీ పంట వివరాలు నమోదు చేసి, ప్రభుత్వ నిధులను అక్రమంగా పొందినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఇద్దరు (బండ లలిత, చరణ్ సింగ్) ఒక్కో క్వింటాకు రూ.120 చొప్పున కమీషన్, బెజ్జంకి శ్రీనివాస్ ఒక్కో క్వింటాకు రూ.500 బోనస్, రూ.50 మిల్లింగ్ చార్జీ రూపంలో లాభం పొందేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. మొత్తం 8,049 క్వింటాళ్లపై రూ. 2.10 కోట్లు

మిగతా 2వ పేజీలో..



## ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

- ఇండో- యుఎస్ కంపెనీల ప్రతినిధులతో భేటీ
- డిసెంబర్ 8, 9న గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానం

(ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త)

సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు సిద్ధం. ఇండో-యుఎస్ కంపెనీల ప్రతినిధులతో భేటీ, హైదరాబాద్ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానం సీఎం రేవంత్ రెడ్డి బుధవారం రాత్రి మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నారు. రేపు గురువారం ఇండో యుఎస్

మిగతా 2వ పేజీలో..

నీలగిరి వార్త
గురువారం
13- 11- 2025

# దేవుళ్ల వద్ద రాజకీయాలు మంచిది కాదు!

మొదటిపేజీ తరువాయి..

గ్రీనరీ, ప్లాంటేషన్ చేయాలన్నారు. కావాల్సిన గ్రానైట్ వేగవంతంగా తెప్పించుకోవాలన్నారు. మేడారం లో రోడ్డు నిర్మాణ పనులు.. డివైడర్లు, ప్లాంటేషన్‌తో సహా నెల రోజుల్లో పూర్తి కావాలన్నారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా మొదటి విడతలో క్యూ లైన్ షేడ్స్, 4 రోడ్ల లైన్ల విస్తరణ, టెంపర్ అభివృద్ధి, గద్దెల వద్ద భక్తుల కెపాసిటీ 3 వేల నుండి 10 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. 19 ఎకరాలు భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 22 న మళ్ళీ వస్తామని, నిర్దేశిత పనులు పూర్తి కావాలని సూచించారు. నాణ్యతలో రాజీపడేది లేదని, తేడా వస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జాతరకు పక్షం రోజుల ముందుగానే అన్ని పనులను పూర్తి చేస్తామని, గిరిజన పూజార్ల సూచన మేరకే పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని అన్నారు. ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తి చేస్తామని అన్నారు. వచ్చే రెండు వందల సంవత్సరాల కాలం పాటు శాశ్వతంగా నిలిచిపోయే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. భవిష్యత్ లో 10 కోట్ల మంది భక్తులకు సరిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. మేడారం అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ పై త్వరలో ముఖ్యమంత్రి సమీక్షిస్తారని అన్నారు. ఎంత ఖర్చు అయినా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గిరిజనుల సాంప్రదాయాలకు అనుగుణంగా అమ్మ వార్ల గద్దెల ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని, అన్ని పనులను పూర్తి చేసి రానున్న జాతరను విజయవంతం చేస్తామన్నారు.

### చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి

చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నయని, రాష్ట్ర పండుగగా గుర్తించిన మేడారం జాతరను జాతీయ పండుగ గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రులు కోరారు. చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దేవుళ్ల ప్రాంతాలలో గిరిజనుల సాంప్రదాయ పద్ధతి ప్రకారమే గద్దెల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, గిరిజనుల అస్తిత్వం, ఆత్మగౌరవానికి విలువలు ఇస్తూనే పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మరో వారం రోజుల్లోగా గద్దెల ప్రాంతం ఒక రూపానికి వస్తుందని వివరించారు. భక్తులు విశ్వాసం నమ్మకంతో అమ్మవార్లను దర్శించుకోవడానికి వస్తున్నారని, వారి విశ్వాసం దెబ్బ తినకుండా ఆదివాసీల అస్తిత్వం కాపాడుకుంటూ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

# ధాన్యం బోనస్ కొట్టేసిన కేటుగాళ్లు

మొదటిపేజీ తరువాయి..

విలువైన నిధులు అక్రమంగా పొందినట్లు తేలింది. ఇందులో భాగంగా బెజ్జంకి శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులు, బంధువులు 12 మందిని నకిలీ రైతులుగా చూపించి, శాయంపేట మండల పరిధిలోని 278 ఎకరాల ప్రభుత్వ పోడు భూమిలో వరి పంట పండించినట్లు తప్పుడు వివరాలు సమర్పించారు. టోకెన్ బుక్స్ నకిలీగా వ్రాసి, మండల ఏఈఓ, ఏఓ లాగిన్ ఐడీ ల ద్వారా నకిలీ ఎంట్రీలు చేశాడు.దాంతో ప్రభుత్వ కార్పొరేషన్ నిధి నుండి ఈ నకిలీ రైతుల 12 మంది అకౌంట్లలో రూ.1.86 కోట్లు, అదనంగా బండ లలిత, చరణ్ సింగ్, బండ రజినీకర్ రెడ్డి అకౌంట్లలో రూ.24 లక్షలు జమ అయ్యాయి. మొత్తం 15 మంది పేర్లపై 314 ఎకరాలకు, 9,100 క్వింటాళ్లకు గాను రూ.2.10 కోట్లు మోసపూరితంగా పొందినట్లు నిర్ధారణ అయింది.

### నిందితులకు జరిగిన లాభం

బెజ్జంకి శ్రీనివాస్ ు బోనస్ రూ.500 చొప్పున రూ.45 లక్షలు, మిల్లింగ్ చార్జ్ రూ.50 చొప్పున రూ.4.5 లక్షలు,తర్వాత బెజ్జంకి శ్రీనివాస్ రూ.1.32 కోట్లు డ్రా చేసి, అందులో భాగంగా రూ.32 లక్షలు (రిజిస్ట్రేషన్ ఖర్చులతో కలిపి) వెచ్చించి కమలాపూర్ మండలం, పంగిడిపల్లి గ్రామం, సర్వే నం.25/ఎఫ్ లో ఒక ఎకరం భూమి తన కుమారులు బెజ్జంకి పున్నం చారి, బెజ్జంకి శివ కుమార్ పేర్లపై కొనుగోలు చేశాడు. రూ.8 లక్షలు వెచ్చించి టాటా నెక్సాన్ (టీఎస్ 08 జేఆర్ 2471) కారు కొనుగోలు చేశాడు.రూ.1.06 కోట్లు ఖర్చు చేసి గత సీజన్, ప్రస్తుత సీజన్ షార్టేజ్ ధాన్యం కొనుగోలు చేశారు. లారీ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ సుదాటి రాజేశ్వర్ రావు రూ.4 లక్షలు సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్‌కు తిరిగి చెల్లించాడు.దర్యాప్తు సమయంలో రూ.54 లక్షలు నిందితుల బ్యాంక్ అకౌంట్లలో ఫ్రీజ్ చేయబడ్డాయి. అదనంగా రూ.9.50 లక్షల నగదు, రూ.8 లక్షల విలువైన టాటా నెక్సాన్ కారు,ఆర్సీ, రూ.32 లక్షల విలువైన భూమి పత్రాలు స్వాధీనం చేయబడ్డాయి. దర్యాప్తు లో భాగంగా మొత్తం రూ.1,07,84,134/- విలువైన ఆస్తులు, నగదు స్వాధీనం చేయడం జరిగిందని డీసీపీ తెలిపారు.

# ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

కంపెనీల స్ట్రాటజిక్ పాట్నర్ షిప్ ఫోరం ప్రతినిధులతో జరిగే సమావేశంలో రేవంత్ రెడ్డి పాల్గొంటారు. తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలపై చర్చిస్తారు. డిసెంబర్ 8, 9న హైదరాబాద్ లో జరిగే గ్లోబల్ సమ్మిట్ కి వారిని సీఎం ఆహ్వానించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ హైకమాండ్ నేతలను, రాష్టాభివృద్ది పనులకు సంబంధించి కేంద్ర మంత్రులను కలుస్తారా! లేదా!అన్నదానిపై మాత్రం స్పష్టత లేదు.

# విమానాశ్రయాలకు బెదిరింపు కాల్స్

మొదటిపేజీ తరువాయి..

బాంబు బెదిరింపులు రావడంతో ప్రయాణీకులలో భయాందోళనలు నెలకొన్నాయి.తాజాగా మరోసారి బాంబు బెదిరింపులు ప్రయాణికుల్లో తీవ్ర ఆందోళనను పెంచింది. ముంబై నుండి వారణాసికి వెళ్తున్న ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ విమానంకు బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో విమానాన్ని లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయంలో హై అలర్ట్ ప్రకటించి.. అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. ఆ సమయంలో విమానంలో ఉన్న 176 మంది ప్రయాణికులను సురక్షితంగా తరలించారు. అనంతరం అత్యవసర భద్రతా చర్యలను చేపట్టారు. ఈ ఘటనతో విమానాశ్రయంలో కాసేపు గందరగోళ వాతావరణం ఏర్పడింది.

# విద్యావ్యవస్థను బలోపేతం చేస్తున్నాం

## మంత్రి వివేక్ వెంకటస్వామి.

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి :**



రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్, భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నూతనంగా నిర్మించిన జూనియర్ కళాశాల గదులను కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను అభివృద్ధి చేసి సకల సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుని విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించాలని, ఉన్నత స్థాయిలో రాణించాలని తెలిపారు. 2.5 కోట్ల రూపాయల సి.ఎస్.ఆర్ నిధులతో అదనపు గదులు నిర్మించడం జరిగిందని,రామకృష్ణాపూర్ గురుకుల పాఠశాలలో 30లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు 15 రోజులలో ప్రతిపాదనలు అందించాలని తెలిపారు.

### సకల సదుపాయాలతో నాణ్యమైన విద్య : కలెక్టర్

ప్రభుత్వం వైద్య, విద్యా రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య 3 శాతం పెరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో 6 వేల నుండి 7 వేల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునేందుకు ప్రతి ఒక్కరికి అవకాశం ఉందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### గొల్లవాగు ప్రాజెక్టును మా నాన్న కట్టించారు - మంత్రి వివేక్ వెంకటస్వామి..

భీమారం మండలంలోని గొల్లవాగు ప్రాజెక్టులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలను విడుదల చేసిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి. మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం నూరు శాతం రాయితీపై రిజర్వాయర్లు, చెరువులు, వాగులు, గుంటల్లో ఉచితంగా చేప పిల్లలు అందిస్తుందని అన్నారు. చెన్నూర్ లో మోడల్ ఫిష్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తా అని హామీ ఇస్తూ భీమారం మండల కేంద్రంలో సొసైటీ కోసం భవనాన్ని నిర్మించడం జరిగిందని అన్నారు.

# సామాజిక బాధ్యతలో అగ్రగామిగా సింగరేణి సంస్థ..

## సింగరేణి సంస్థ చైర్మన్ బలరామ్ ప్రత్యేక చొరవతో..

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి :**



సివిల్స్ పరీక్షలలో తెలంగాణ సత్తా చాటుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం రెండో ఏడాది మంచి ఫలితాలను సాధించింది. సింగరేణి సంస్థ చైర్మన్ ఎన్ బలరామ్ ప్రత్యేక చొరవతో ఈ ప్రోత్సాహకాన్ని అందుకున్న మొత్తం 202 మందిలో, 43 మంది మెయిన్స్ పాసై ఫైనల్ ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారు. ఈ పథకంలో భాగంగా ప్రిలిమ్స్ లో పాసైన 202 మంది సివిల్స్ అభ్యర్థులకు మెయిన్స్‌లో పాల్గొనడానికి సింగరేణి యాజమాన్యం సి.ఎస్.ఆర్ నిధుల నుండి ఒక్కొక్కరికి లక్ష రూపాయలను అందించింది. ఈ ప్రోత్సాహకంతో సివిల్ అభ్యర్థులు ఆర్థికపరమైన అంశాల గురించి ఆలోచించకుండా ఏకాగ్రతతో మెయిన్స్ పరీక్ష రాయడం వల్ల 43 మంది మెయిన్స్ పాసై ఫైనల్ ఇంటర్వ్యూలకు ఎంపిక అయ్యారని సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ ఒక ప్రకటన విడుదల చేశారు. అభయహస్తం పథకానికి సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యతగా ఆర్థిక సహకారం అందించిందని అన్నారు. ఒకేసారిగా 43 మంది ఫైనల్ ఇంటర్వ్యూకి ఎంపిక కావడం ఎంతో సంతోషకరంగా ఉందని, గత సంవత్సరం తాము 140 మంది ప్రిలిమ్స్ పాస్ అయిన అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ప్రోత్సాహకాన్ని అందించామని అయితే వారిలో 20 మంది ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని గుర్తు చేస్తూ వారికి మరో లక్ష చొప్పున ప్రోత్సహకం అందజేయగా వారిలో ఏడుగురు విజేతలుగా నిలిచారని తెలిపారు. ఫైనల్స్‌లో కూడా విజేతలై రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మరో లక్ష రూపాయలు ప్రోత్సహకం అందిస్తామని, మాక్ ఇంటర్వ్యూలు ఏర్పాటు చేస్తామని అన్నారు.

# గువ్వలగుట్టలో అటవీ అధికారులపై గిరిజనులు దాడి

**దేవరకొండ - నీలగిరివార్త:**



దేవరకొండ నియోజకవర్గంలో పోడు భూముల సమస్య మరొకసారి ఉద్రిక్తతలకు దారి తీసింది. చందంపేట మండలం గువ్వల గుట్ట అటవీ ప్రాంతంలో పోడు సాగు చేస్తున్నారన్న సమాచారంతో ఫారెస్ట్ రేంజ్ అధికారి నేతృత్వంలో గువ్వలగుట్ట ప్రాంతంలో అధికారుల బృందం అడవుల్లోకి వెళ్లారు. అటవీశాఖ అధికారులు భూమిని ఖాళీ చేయమని గిరిజన రైతులను కోరగా తమకు పోడుహక్కులు ఉన్నాయని ఆ భూమి తమదని అటవీశాఖ అధికారులతో గిరిజనులు వాదించారు. ఈ క్రమంలో అటవీ శాఖ అధికారులకు గిరిజన రైతులకు మధ్య చోటుచేసుకున్న తీవ్ర వాగ్వాదం దాడులకు దారితీసింది. గిరిజనులు ఆవేశంతో కర్రలు, రాళ్లతో అటవీశాఖ అధికారులపై ఒక్కసారిగా దాడి చేశారు. ఈ దాడిలో 7 అధికారులు గాయపడినట్లు ప్రాథమిక సమాచారం. గాయపడిన వారు దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్నారు.గాయపడిన వారిలో మహమ్మద్ ఖాజా,మోహిత్ కృష్ణ, విష్ణు, సుమన్, కిరణ్ కుమార్, శ్రీనివాస్ కుమార్, చంద్రయ్య లు గాయపడినట్టు సమాచారం. ఇదిలా ఉండగా అటవీశాఖ అధికారులపై దాడి చేసిన గిరిజన రైతులపై సమాచారం అందుకున్న చందంపేట పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని అక్కడి పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. అటవీశాఖ అధికారుల ఫిర్యాదు మేరకు గిరిజనులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.

# 51 శాతం మందికి చేదెక్కిన ఓటు!

మొదటిపేజీ తరువాయి..

పడతాయో ఆ అభ్యర్థిదే గెలుపు. ఓట్లేసిన 1,95,548 మందిని పక్కనపెడితే మరి ఓటింగుకు హాజరుకాని సుమారు 2 లక్షల మంది మాటేమిటి ? వీళ్ళు ఎందుకు ఓటింగుకు రాలేదో తెలీదు. అభ్యర్థుల్లో ఎవరూ నచ్చలేదా ? లేకపోతే ఎన్నికల సిస్టమ్ మీదే నమ్మకం లేదా ? లేకపోతే ఓటింగులో పాల్గొనటానికి మించిన బిజీలో ఉన్నారా అన్నదే తెలీటం లేదు.

### అన్ని పార్టీలు చాలెంజ్‌గా..

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు గెలుపు చాలా ముఖ్యంకాబట్టి ఉపఎన్నికను చాలెంజుగా తీసుకున్నాయి. అందుకనే ఓటర్లను పదేపదే కలిసి ఓట్లేయమని విజ్ఞప్తులు చేశాయి. మూడు పార్టీలు పోటాపోటీగా డబ్బులు కూడా పంచినట్లు బాగా ప్రచారంలో ఉంది. ఏడు డివిజన్లలోని 30 కాలనీలు, 70 బస్తీల్లో 4.01 లక్షల ఓటర్లున్నారు. వీరిలో మధ్య, దిగువ తరగతి జనాలతో పాటు పేదలే ఎక్కువ. పార్టీల అంచనా ఏమిటంటే పోలైన ఓట్లలో కాలనీల్లోని ఓటర్ల కన్నా బస్తీల్లోని ఓటర్లే ఎక్కువమంది ఓటింగులో పాల్గొన్నారు. అందుకనే 48.76 శాతం ఓటింగన్నా నమోదైంది లేకపోతే మరీ అన్యాయంగా ఉండేది ఓటింగ్ శాతం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్న రోడ్డుషోలు, కార్నర్ మీటింగులు, బహిరంగసభకు జనాలు విపరీతంగా హాజరయ్యారు. ఇదే ఊపు పోలింగు రోజున కూడా కనబడుతుందని, ఓటింగ్ బ్రహ్మాండంగా జరుగుతుందని ఆశించిన పార్టీలకు ఓటర్లు పెద్ద షాకిచ్చారు.

### అన్ని నియోజకవర్గాల్లో ఒకే పరిస్థితి : తిరునహరి శేషు

హైదరాబాదు జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో కూడా 50 శాతం పోలింగ్ దాటలేదని కాకతీయ యూనివర్సిటి ఎకనామిక్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరునహరి శేషు గుర్తుచేశారు. తెలంగాణ ఫెడరల్‌తో తక్కువ ఓటింగ్ శాతం నమోదుపై మాట్లాడుతు 2014 ఎన్నికల్లో మాత్రమే జూబ్లీహిల్స్ లో 50శాతం పోలైంది" అన్నారు. 2023 ఎన్నికల్లో కూడా 47 శాతం ఓట్లే పోలయ్యాయి అని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని 80శాతం ఓటర్లు బస్తీల్లోనే ఉంటున్నారు అని తెలిపారు.వీళ్ళలో ఎక్కువమంది డైలీలేబర్ కాబట్టి పనుల్లోకి వెళ్ళటానికే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు అని చెప్పారు.

### ఈసీ అధ్యయనం చేయాలి : రవీంద్రశేషు

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓటర్ల అడ్రస్సులు మారిపోయుండచ్చని సీనియర్ జర్నలిస్టు అమరవాది రవీంద్రశేషు అభిప్రాయపడ్డారు. ఓటర్లలో పార్టీలు కదలిక తీసుకురాలేకపోయినట్లు చెప్పారు. 20శాతం జనాభాకు నియోజకవర్గంలో అసలు ఓట్లే ఉండకపోవచ్చని అనుమానం వ్యక్తంచేశారు. మెజారిటి ఓటర్లు పోలింగులో పాల్గొనకపోవటంపై ఎన్నికల కమీషన్ అధ్యయనం చేయాలని సూచించారు.

### ప్రచారానికి కనెక్ట్ కాలేదు : చలసాని నరేంద్ర

ఎన్నికల్లో ప్రచారం హైపిచ్ లో జరగలేదని అందుకనే జనాలను పార్టీలు ఆకట్టుకోలేకపోయినట్లు సీనియర్ జర్నలిస్టు చలసాని నరేంద్ర అభిప్రాయపడ్డారు. ఒక విధంగా ఓటర్లలో స్తబ్దత కనబడింది అన్నారు. అభ్యర్థులకు కచ్చితంగా ఓటేయాలన్న ఆలోచన జనాల్లో పెద్దగా కనబడలేదని చెప్పారు. పార్టీలు, అభ్యర్థుల ప్రచారం కూడా ఏదో మొక్కుబడిగా జరిగిందని చెప్పారు.కచ్చితంగా ఓటువేయాలన్న కదలికను జనాల్లో నేతలు తీసుకురాలేకపోయారు అని అభిప్రాయపడ్డారు. పార్టీల మధ్య పోరాటం తప్ప అభ్యర్థుల మధ్య పోరాటంగా జనాలు చూడలేదు అన్నారు. ఎవరు గెలిచినా పెద్దగా ఉపయోగంలేదని ఓటర్లు ఆలోచించినట్లున్నారు అనే అనుమానాన్ని వ్యక్తంచేశారు. చివరగా ఉపఎన్నికతో జనాలో పెద్దగా కనెక్ట్ కాలేకపోయారని చెప్పారు.

# బాస్ వచ్చి ఉంటే మరోలా ఉండేదా?

మొదటిపేజీ తరువాయి..

తమవైపే ఉన్నారని, అయితే మరింత పటిష్ట వ్యూహాన్ని అమలు చేసి ఉంటే ఫలితం వేరేలా ఉండేదన్న చర్చ బీఆర్ఎస్ లో జరుగుతోంది. ఎగ్జిట్ పోల్స్ సర్వే ఫలితాలు చూస్తే కాంగ్రెస్ కు, బీఆర్ఎస్ కు మధ్య పెద్ద వ్యత్యాసం ఏమీ లేకపోవడం ఇప్పుడు బీఆర్ఎస్ ను ఆలోచనలో పడేసింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఇంకాస్త ఎఫర్ట్ పెట్టి ఉంటే బాగుండేదన్న చర్చ గులాబీ పార్టీ నేతల్లో జరుగుతోంది. అందులో ప్రధానంగా పార్టీ అధినేత కేసీఆర్ ఎన్నికల ప్రచారానికి వచ్చి ఉంటే.. పరిస్థితి మరోలా ఉండేదన్న అభిప్రాయం బీఆర్ఎస్ పార్టీలో వ్యక్తమవుతోందని తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ ఒక్క రోడ్ షో లో పాల్గొని ప్రసంగించినా.. ఆ ప్రభావం చాలా ఉండేదన్న టాక్ బీఆర్ఎస్ లో వినిపిస్తోంది. అలా కాకపోయినా కనీసం కేసీఆర్ తో జూబ్లీహిల్స్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడించి, ఒక చిన్న వీడియో సందేశం ఇప్పించినా బాగుండేదని అంటున్నారు. కేసీఆర్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ప్రచారం చేస్తే కచ్చితంగా 4 నుంచి 5శాతం ఓటర్లు ప్రభావితం అయ్యేవారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారానికి రాకపోవడాన్ని అధికార కాంగ్రెస్ తమకు అనుకూలంగా మార్చుకుందన్న చర్చ జరుగుతోంది. కేసీఆర్ ఓటు అడగనప్పుడు వారి అభ్యర్థికి ఓటు వేయాల్సిన అవసరం ఏముందన్న కోణంలో రేవంత్ రెడ్డి లేవనెత్తిన పాయింట్ కాంగ్రెస్ కు కలిసి వచ్చిందనే గుసగుసలు బీఆర్ఎస్‌లో వినిపిస్తున్నాయి.

# ఢిల్లీ బాంబ్ బ్లాస్ట్ కేసులో ట్విస్ట్!

మొదటిపేజీ తరువాయి..

లిస్ట్ లో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్ వంటి ఇతర ప్రముఖ కట్టడాలు ఉన్నట్లుగా జాతీయ మీడియాలో పెద్ద ఎత్తున కథనాలు వస్తున్న విషయం తెలిసిందే! ఇదిలా ఉండగా ఈ కేసులో మరోఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఉగ్రమూకలు కారుతో బ్లాస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ బాంబ్ బ్లాస్ట్‌లో అనూహ్యంగా మరోఅనుమానిత కారు వెలుగులోకి రావడం కలకలం రేపింది. ఆ కారు ఎవరది? ఎక్కడ ఉందనే కోణంలో ఢిల్లీ క్రైం బ్రాంచ్ పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. ఆ కారు డాక్టర్ ఉమర్ పేరు మీద రిజిస్టర్ అయినట్లు తెలుస్తోంది. ఆ కారు(ఫోర్డు కారు నెం.డీఎల్ 10 కె 0458) కోసం దర్యాప్తు బృందాలు వేట కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అన్ని పోలీస్ స్టేషన్లను నిఘా సంస్థలు ఇప్పటికే అప్రమత్తం చేశాయి. ఢిల్లీతో పాటు జమ్ముకశ్మీర్, హర్యానా, ఉత్తర్రప్రదేశ్ రాష్ట్రాల్లో కారు కోసం ముమ్మరంగా గాలింపు కొనసాగుతోంది. పోలీసుల అంచనా ప్రకారం కారు ఆచూకీ తెలిస్తే కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం తెలుస్తోంది.

# కాళేశ్వరం కేసులో కేసీఆర్‌కు బిగ్ రిలీఫ్!

మొదటిపేజీ తరువాయి..

కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోవద్దని కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ సీఎస్ ఎస్‌కే జోషి, ఐఏఎస్ స్మిత సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన హైకోర్టు అంతకు ముందుకు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు పొడిగిస్తున్నట్లుగా పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్‌సింగ్, న్యాయమూర్తి జీఎం మోయిద్దీన్‌లతో కూడిన డివిజన్ ఈ పిటిషన్ పై ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం కేసు విచారణను జనవరి 19కి వాయిదా వేసింది. ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేసేందుకు గాను 4 వారాల పాటు గడువు, పిటిషనర్లకు మరో మూడు వారాల పాటు సమయం ఇచ్చింది. అప్పటి వరకు కేసులో ఎలాంటి చర్యలు తీసుకోరాదంటూ మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది.

## జూబ్లీపోల్స్‌లో కోడ్ ఉల్లంఘనలు!

మొదటిపేజీ తరువాయి..

పోలీసు అధికారులు కోరారు. కాగా, జూబ్లీహిల్స్ బైపోల్‌లో మధ్యాహ్నం 3 గంటల వరకు 40.20 శాతం పోలింగ్ నమోదైంది. సా యంత్రం 6గంటలవరకు ఉపఎన్నిక కొనసాగుతుందని స్పష్టం చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
గురువారం
13.11.2025

# అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

## రైతు పంటకు పూర్తి భరోసా చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**- టీజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి**

**సంగారెడ్డి, నవంబర్ 12 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):**

రైతులు ఎలాంటి ఆందోళన అవసరం లేదు. తమ పంటకు పూర్తి రక్షణ, పూర్తి భరోసా ప్రభుత్వమే ఇస్తుందని టీజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. బుధవారం కొండాపూర్, గొల్లపల్లి గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం అలియాబాద్ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న కొత్త పంచాయతీ భవనానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వమే రైతు బంధువుల పక్షంలో నిలబడింది. ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అని స్పష్టం చేశారు. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని పాలన ప్రజలందరికీ తెలిసిన విషయమే. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వర్గానికీ న్యాయం చేస్తోంది అని తెలిపారు. అలాగే ఆరు గ్యారెంటీల అమలుతో ప్రజలు ఊపిరి పీలుస్తున్నారని చెప్పారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలని వివరించారు. రైతు పంటకు గౌరవం కల్పించడం, పేదల జీవితానికి అండగా నిలవడం ఇదే కాంగ్రెస్ పాలన ప్రత్యేకత అని నిర్మల జగ్గారెడ్డి పేర్కొన్నారు.



## అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమం.. పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లోని గౌతమినగర్ లో జి. శ్రీకాంత్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా కార్పొరేటర్ అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ... స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప, చల్లనిచూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మాజీ కౌన్సిలర్ జి.రవీందర్ రావు, సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, సత్యనారాయణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, యువ నాయకులు మిరియాల ప్రీతం, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజకు ఆహ్వానిస్తూ

**ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద కి ఆహ్వానము.**

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు కార్యాలయంలో మరియు ఎమ్మెల్యే కార్యాలయంలో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కు చెందిన శ్రీనివాస్ నగర్ శ్రీ ధర్మ శాస్త్ర అలయ చైర్మెన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ సర్పంచ్ %c% మాజీ కౌన్సిలర్ అర్జుల అనంత స్వామి,సీనియర్ నాయకులు రమేష్, నాయకులు దశరథ్, రవి, బ్యాగారి యాదగిరి మరియు వారి కుమారుడు బ్యాగారి వివేక్ (కన్నె స్వామి)ల వారు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద లను కలిసి నిజాంపేట్ అంబేద్కర్ విగ్రహం వద్ద రేపు అనగా 13-11-2025 06:00 గంటలకు జరిగే అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమానికి ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందచేశారు.



## అక్రమంగా తరలిస్తున్న 360 కిలోల బెల్లం పట్టిక పట్టివేత

**దేవరకొండ నీలగిరి వార్త**

మర్రిగూడ మండలం ఖుదాబక్ష్ ప్రాంతంలో అక్రమంగా తరలిస్తున్న 360 కిలోల బెల్లం, పట్టికను నల్లగొండ జిల్లా ఎన్ ఫోర్స్ మెంట్ పోలీసులు మంగళవారం తెల్లవారుజామున పట్టుకున్నారు.ఎస్ ఆదేశాలమేరకు ఈఐ రాకేష్ ఆధ్వర్యంలో ఎస్ఐ మరియు సిబ్బంది ఖుదాబక్ష్ పల్లి నుండి శివన్నగూడెం రోడ్ వైపు జరిపిన రూట్ వాచ్ లో వ్యాగన్ఆర్ జెడ్ ఎక్స్ ఐ వాహనంలో అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నామని తెలిపారు. ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని కారును సీజ్ చేసి నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించామని తెలిపారు.











**నాణ్యతతో రాజీపడేది లేదు.**

**తేడా వస్తే ఉపేక్షించేది లేదు.**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి ఎట్టిపరిస్థితుల్లోనూ డిసెంబర్ 20 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.బుధవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 11 గంటల 30 నిమిషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సీ,ఎస్టీ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కేఎస్ శ్రీనివాసరాజు గార్లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరీష్ పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సీ,ఎస్టీ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ లు మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను మంత్రులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అనంతరం మంత్రులు మేడారం హరిత కాకతీయ హోటల్ లో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లతో కలిసి సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులు, గుత్తేదార్లతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి, మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై కూలంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మేడారం లో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై, ప్రాకారం లోపల,సివిల్ పనులు, గద్దెల ఎత్తు పెంచడం, నిర్మాణం , ప్రధాన ద్వారాలు, ఆర్చ్, 4 వాచ్ టవర్లు, ప్రాకారానికి చుట్టూ సిసి రోడ్డు పనులను సమాంతరంగా చేపట్టి నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలన్నారు. దీనికోసం గ్రేనర్, ప్లాంటేషన్ చేయాలన్నారు. కావలసిన గ్రానైట్ వేగవంతంగా తెప్పించుకోవాలని అన్నారు.మెన్ మెటీరియల్ పెంచి 24 గంటలు పనులు జరగాలన్నారు. మేడారం లో రోడ్ల నిర్మాణ పనులు డివైడర్లు, ప్లాంటేషన్ తో సహా నెల రోజుల్లో పూర్తి కావాలి. మాస్టర్ ప్లాన్ లో భాగంగా మొదటి విడతలో క్యూ లైన్ షెడ్స్, 4 రోడ్ల లైన్ల విస్తరణ, టెంపర్ అభివృద్ధి, గద్దెల వద్ద భక్తుల కెపాసిటీ 3 వేల నుండి 10 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. 19 ఎకరాల భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి కోరిన విధంగా జంపన్న వాగు పై చెక్ డ్యామ్ ల ఏర్పాటుకు ఇరిగేషన్ అధికారులు తక్షణమే ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. శాశ్వత బస్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదించాలని, పర్యాటక శాఖ ద్వారా జంపన్నవాగు అభివృద్ధి, సుందరీకరణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా 4 అధునాతన పశువధశాలల ఏర్పాటు చేయాలని తెలిపారు. మేడారం చుట్టుప్రక్కల రహదారులకు మరమ్మతులు చేయాలి. మేడారం కు వచ్చే ప్రధాన రహదారిలో ఎలాంటి అడ్డంకులు ఉండకుండా ప్రధాన రహదారిలో అక్కడక్కడ మిగిలి ఉన్న పనులతో పాటు మల్లంపల్లి బ్రిడ్జి, కటాక్షపూర్ బ్రిడ్జి పై ప్రత్యేక శ్రద్ధ చూపి డిసెంబర్ 15 లోగా పూర్తి కావాలని నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు.అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించేందుకు ఈ నెల 22 న వస్తానని, నిర్దేశిత ఆయా పనులు పూర్తి కావాలని అన్నారు. నాణ్యతతో రాజీపడేది లేదని, తేడా వస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కేఎస్ శ్రీనివాసరాజు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. హరీష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు రెవెన్యూ సి హెచ్ మహేందర్ జీ, స్థానిక సంస్థల సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బి, పి ఆర్ ఈ ఎన్ సి, ఆర్టీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జాతరకు పక్షం రోజుల ముందుగానే అన్ని పనులను పూర్తి చేస్తామని, గిరిజన పూజార్ల సూచన మేరకే పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని అన్నారు.ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తి చేస్తామని అన్నారు. వచ్చే రెండు వందల సంవత్సరాల కాలం పాటు శాశ్వతంగా నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, 25 రోజుల క్రితం పనులు ప్రారంభం కాగా ఆయా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు.ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, భవిష్యత్ లో 10 కోట్ల మంది భక్తులకు సరిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. మేడారంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మేడారం మాస్టర్ ప్లాన్ పై త్వరలో ముఖ్యమంత్రి సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఎంత డబ్బు ఖర్చు అయినా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గిరిజనుల సాంప్రదాయాలకు అనుగుణంగా అమ్మవార్ల గద్దెల ప్రాంతాన్ని తీర్చిదిద్దు తామని, అన్ని పనులను పూర్తి చేసి రానున్న మేడారం మహా జాతరను విజయవంతం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని, గతంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలను నేటి ప్రజా ప్రభుత్వం చేస్తున్నదని వివరించారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, రాష్ట్ర పండుగగా గుర్తించిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగ గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయకుండా నిర్దేశించిన సమయంలో సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు.రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఏ. లక్ష్మణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవార్లను దర్శించుకుని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ దేవుళ్ళ ప్రాంతాలలో గిరిజనుల సాంప్రదాయ పద్ధతి ప్రకారమే గద్దెల పునరుద్ధరణ పనులు కొనసాగు తున్నా యని, గిరిజనుల అస్తిత్వం ఆత్మ గౌరవానికి విలువలు ఇస్తూనే పనులు చేపడు తున్నట్లు , మరో వారం రోజుల్లో గా గద్దెల ప్రాంతం ఒక రూపానికి వస్తుందని వివరించారు. భక్తుల విశ్వాసం నమ్మకంతో అమ్మవార్లను దర్శించుకోవడానికి వస్తున్నారని, వారి విశ్వాసం దెబ్బ తినకుండా ఆదివాసీల అస్తిత్వం కాపాడుకుంటూ పనులు పూర్తి చేస్తామని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి అనుకున్న సమయంలోగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.అనంతరం సాయంత్రం 3 గంటల 40 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. హరీష్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాదు బయలుదేరారు.

## "హలో బీసీ చలో కామారెడ్డి నవంబర్ 15న ఆక్రోశ సభకు పిలుపు

**కరపత్రం ఆవిష్కరించిన బీసీ సంఘం నాయకులు**

**బీసీ సంఘం మండలనాయకులు జనగాని లక్ష్మీనారాయణ బత్తిని శ్రీనివాసులు**

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 12:**

42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నవంబర్ 15న కామారెడ్డిలో నిర్వహించనున్న బీసీ ఆక్రోశ సభ కరపత్రాన్ని బీసీ సంఘం మండల నాయకులు జనగాని లక్ష్మీనారాయణ బత్తిని శ్రీనివాసులు ఆవిష్కరించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార పార్టీ గతంలో కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ కేటాయింపు వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా కేవలం 9,200 కోట్లు మాత్రమే కేటాయించి ఖర్చు మాత్రం 2,068 కోట్లు చేయడం దురదృష్టకరమన్నారు జనాభా దామాషా ప్రకారం బీసీలకు న్యాయం చేయడంలో ఏ రాజకీయ పార్టీ చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని విమర్శించారు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లకు రాష్ట్రపతి ప్రభుత్వాలు చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని అలాగే ప్రతి ఏటా 20 వేల కోట్లు బీసీ సబ్ ప్లాన్ కేటాయించి చిత్తశుద్ధితో వినియోగించాలని డిమాండ్ చేశారు అన్ని కార్పొరేషన్ నామినేటెడ్ పదవుల్లో జనాభా ఆధారంగా బీసీలకు సమాన వాటా ఇవ్వాలని కోరారు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై బీసీ ప్రజలంతా పోరాటానికి సిద్ధమవుతూ నవంబర్ 15న కామారెడ్డిలో బీసీ ఆక్రోశ సభను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు ఎల్కతుర్తి మండలంలోని బీసీ ప్రజలంతా భారీగా తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ నాయకులు బొంకూరి రాజు ఎల్వారి రాజేష్ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రేణు కుంట్ల సాంబయ్య దళిత నాయకులు ఎర్ర ప్రకాష్ జన్ను రమేష్ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు



## రబీ బోనస్ తక్షణమే చెల్లించాలిబీ సిపిఎం

నీలగిరి వార్త వైరాబీ/

అకాల వర్షం రావడంతో చేతికొచ్చిన వరి పంటలు దెబ్బతిన్నాయి కావున వరి పంటలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని మద్దతు ధరతో పాటు బోనస్ తక్షణమే చెల్లించాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం డిమాండ్ చేశారు. వైరా మున్సిపాలిటీలో జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ...... రబీ సీజన్ కు సంబంధించిన బోనస్ డబ్బులు ఇంకా రైతులకు అందలేదని. వెంటనే వాటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు ఉన్నారు.



## బాల్య వివాహ రహిత జిల్లా మననందరి బాధ్యత

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 12 :

ఖమ్మం జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకై వందరోజుల ప్రచార ఉద్యమ గోడ పత్రికను బుధవారం ఆయన తన చాంబర్లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని తెలంగాణ లక్ష్యం లో భాగంగా ఖమ్మం జిల్లాను బాల్య వివాహ రహిత మొట్టమొదటి జిల్లా గా తెలంగాణలో కీర్తికెక్కెలా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, జిల్లా ప్రజలు, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆడపిల్లల సర్వతోముఖాభివృద్ధికి బాల్య వివాహాలు అడ్డుగోడలు కాకూడదని వారిని పుట్టనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం.. అని తెలిపారు. ఎవరైనా బాల్యవివాహాలను చేయడానికి ప్రయత్నించిన, సహకరించిన చట్ట ప్రకారం శిక్ష అర్హులవుతారని హెచ్చరించారు. బాలల యొక్క సమస్యలను 24 గంటలు పని చేసే చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమం నందు జిల్లా బాలల సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్, వి రాజేష్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ చందు నాయక్, ఉమెన్ హబ్ బాధ్యులు సమ్రీన్ తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇల్లును ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించి నూతన వస్త్రాలు పసుపు కుంకుమ బహుకరుణ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ విలీన గ్రామం శాత్రాజుపల్లి లోని ఒకటో వార్డులో నాగుల సుస్మిత అనిల్ నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇల్లును వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించి వారికి నూతన వస్త్రాలను మరియు పసుపు కుంకుమ గాజులను బహుమతిగా ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సమంపల్లి తిరుపతి చిగుర్ల కొమురయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నాల మోహన్ లింగంపల్లి కిరణ్ పాశం కిషన్ గుంటి ప్రశాంత్ గుడిసె శ్రీనివాస్ అవధూత తిరుపతి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గాయత్రి వెంకటేశ్వరావు ని పరామర్శించిన మంత్రివర్యులు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు ఇటీవల కాలంలో అనారోగ్యం కారణంగా హాస్పిటల్ నుండి వచ్చిన జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లా కార్యదర్శి గాయత్రి వెంకటేశ్వరరావు ని కొవ్వూరు పట్టణంలోని స్వగృహం నందు బుధవారం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ పరామర్శించారు ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు . త్వరగా కోలుకోవాలని మరల కొవ్వూరు నియోజవర్గంలో పార్టీ కోసం నిలబడాలని భరోసానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొవ్వూరు జనసేన పార్టీ మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, చాగల్లు జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఉప్పులూరు చిరంజీవి, పశ్చిమగోదావరి జిల్లా పోగ్రామ్ కమిటీ మెంబర్ కల్లేపల్లి ప్రభాత్, బీసీ నాయకులు డిఎన్ఎల్ ప్రసాద్, ఏఎంసి డైరెక్టర్ గంగుమల్ల స్వామి, పట్టణ నాయకులు పోలిశెట్టి శివ మరియు కోటే చంద్రరావు, బిజెపి నాయకులు గంద్రోతు పవన్ పాల్గొన్నారు.



## చెరువుల పునరుజ్జీవం, సుందరీకరణ లో మల్లిగవాడ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

గుర్నాధమ్ చెరువు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..

మియపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ లోని గుర్నాథమ్ చెరువు సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టిన చెరువు పునర్జీవనంలో భాగంగా సుందరికరణ , పునరుద్ధరణ పనులు పూర్తయిన సందర్భంగా చెరువును బుధవారం రోజు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగ వాడ్ , నెక్సస్ సెలెక్ట్ మాల్స్ ప్రతినిధులతో కలిసి ప్రారం భించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియో జకవర్గం లో ని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, చెరువుల సుందరికరణ తో స్వచ్ఛమైన వర్షపు జల సిరులను ఒడిసిపడుద్దా మని, చెరువుల జలకళ తో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే నా ధ్యేయంగా పనిచేస్తానని,చెరువులను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయి ,జీవ వైవిధ్యం పెరుగుతుంది,పక్షులు వలసలు మొదలు అవుతాయి అని, చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని , చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధి చేసే వారు కనబడే దేవుళ్ళతో సమానమని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. మియాపూర్ లో అన్ని చెరువులకు సుందరికరణ భాగ్యము కలిగినది .త్వరలోనే మియపూర్ రూపురేఖలు మారునని దశ దిశ మారినది అని ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే నా లక్ష్యం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. గుర్నాథమ్ చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు ,సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింప జేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు.మియాపూర్ లోని చెరువులకు నేటి తో దశ దిశ మారినది అని, ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువులను అభివృద్ధి చేపట్టడం జరిగినది అని, మురికి కూపం లాంటి చెరువులకు స్వచ్ఛమైన మంచి నీరు లాంటి చేరువుళ్లుగా తీర్చిదిద్దాడమే ధ్యేయం గా పని చేసి నిరూపించడం జరుగుతుంది అని ,గుర్నాథమ్ చెరువు పునర్జీవనం తరువాత సుజల జలం తో అపురూప దృశ్యకావ్యంగా ఆవిష్కృతమైతది అనడంలో ఎటువంటి సందేహం లేదు అని , చెరువు కట్ట చుట్టూ చెట్లు పెంచి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. నెక్సస్ సెలెక్ట్ మా ల్స్ సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం చాలా అభినదించదగ్గ విషయం అని, సమాజ హితం ,సమాజ సేవ చేయడం కోసం ముందుకు రావడం చాలా గర్వించదగ్గ విషయ అని, లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్ , సాఫ్ట్ వెర్ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియ చేసారు. చెరువు సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టడం



జరుగుతుంది అని,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకు వస్తామని,పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియ చేసారు. అదేవిధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ , మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం, అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం ,పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపట్టడం జరిగినది అని పి ఏ సి చైర్మన్ గాంధీ పేర్కొన్నారు చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సింగ్ (కంచె) నిర్మాణం మరియు చెరువు యొక్క అలుగు నిర్మాణము మరియు చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని ,చెరువు సుందరికరణ మరియు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువచ్చామని అదేవిధంగా ప్రణాళిక తో పనులు చేపట్టడం జరిగినది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు .అదేవిధంగా చెరువులను సంరక్షణిచడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా చెరువును సుందర వనంగా,శోభితవర్ణంగా తీర్చిదిద్దుతామని, అదేవిదంగా చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువుల ను సంరక్షిస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ పేర్కొన్నారు .చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ,చెరువులు కలుషితం కాకుండా, కబ్జాలకు గురి కాకుండా చెరువులను పూర్తి స్థాయి లోసంరక్షిస్తామని , చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసి ,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని, అలాగే నియోజకవర్గం లోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలిపారు. చెరువుల పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని పి ఏ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగింది.చెరువు చుట్టుపక్కల కాలనీ వాసులు మరియు ప్రజలు చెరువును సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత యుతంగా సామాజిక బాధ్యతో సంరక్షించుకోవలని, చెరువుల పరిరక్షణ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నెక్సస్ సెలెక్ట్ మాల్స్ ప్రతినిధులు జయన్ నాయక్, నిలేష్ సింగ్, నిశాంక్ జోషి, హర్ష, తన్వీర్ షేక్ బ్లాక్ స్టోన్ గ్లోబల్ ఈ ఎస్ జి ప్రతినిధులు ఏరిక్, పారిస్, సిఐటీ సంస్థ ప్రతినిదులు చైతన్య, రాము కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హిందూ జనశక్తి ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్న అనంతగిరి 5వ గిరి ప్రదక్షిణ

హిందూ జనశక్తి అనంతగిరి జిల్లా అధ్యక్షులు సారా జగన్ భక్తుల నుండి భారీగా స్పందన

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

హిందూ పురాణాలు, సాంప్రదాయాలలో ఈ నెల 14 న గిరి ప్రదక్షిణకు గొప్ప ప్రాధాన్యం ఉంటుంది. గిరి ప్రదక్షిణం చేయడం వల్ల యాగాలు, హెూమాలు చేసిన పుణ్యఫలం గిరి ప్రదక్షిణ వల్ల లభిస్తుందని పండితులు చెబుతుంటారు.

### 25 కిలోమీటర్ల పాదయాత్ర

తెలంగాణ ఊటీగా పిలువబడే అనంతగిరి హైదరాబాద్‌కు అత్యంత చేరువలో ఉంటుంది. ఈ కొండలలో అనంతపద్మనాభ స్వామి కొలువై ఉన్నారు. అశేషమైన భక్తుల కొంగుబంగారం శ్రీ అనంతపద్మనాభ స్వామి వారి ఆలయం అనంతుని పేరుపైనే ఈ కొండలకు "అనంతగిరి" అనే పేరు వచ్చింది. అనంతపద్మనాభ స్వామి కొలువైన అనంతగిరి కొండల చుట్టూ తిరిగే ఈ గిరి ప్రదక్షిణం 25 కిలోమీటర్ల దూరం కొనసాగుతుంది.

### గిరి ప్రదక్షిణ ప్రారంభమైందిలా

అనంతగిరి గిరి ప్రదక్షిణ ప్రారంభం కావడానికి ప్రధాన ఉద్దేశం గిరి ప్రదక్షిణం చేయడం ద్వారా లభించే అనంతుడి అనంతమైన కృపా కటాక్షాలు ఒకటైతే, అనంతగిరి కొండలు అనంతుడివే అని ప్రతిపాదించడం మరో ముఖ్య ఉద్దేశం. అనంతగిరి ఆధ్యాత్మికతను, ప్రకృతిని, పర్యావరణాన్ని కబ్జాల నుండి కాపాడటమే ఈ కార్యక్రమం ప్రారంభించడానికి ముఖ్య లక్ష్యం.

### నలుగురితో ప్రారంభమై వేలాదిగా

ఈ అనంతగిరి గిరి ప్రదక్షిణం హిందూ జనశక్తి ఆధ్వర్యంలో 2019లో ప్రారంభించబడింది. అనంతగిరి పర్యావరణాన్ని కాపాడటం ఎలా అనే ఆలోచనలతో ఈ కార్యక్రమం రూపుదాల్చింది. కొండల ఆధ్యాత్మికత, పర్యావరణం కాపాడాలంటే గిరి ప్రదక్షిణ చేయడం వల్ల కొండలు దేవుడివే అని అవగాహన పెరుగుతుందని, హాని తలపెట్టకుండా కాపాడాలని హిందూ జనశక్తి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, అప్పటి జిల్లా అధ్యక్షుడు సదానంద్ రెడ్డి ఆలోచించారు. ఈ ఆలోచనను మరో ఇద్దరు వ్యక్తులతో పంచుకొని, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకుడు అంజిరెడ్డి, టి.డబ్ల్యూ.జే. జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలులతో కలిసి కార్యాచరణ రూపొందించారు.

### ముఖ్య అతిథిగా మాణిక్ ప్రభు సంస్థాన్ మహారాజ్

కొండల చుట్టూ నిర్వహించే గిరి ప్రదక్షిణ కోసం 25 కిలోమీటర్ల మ్యాప్ సిద్ధం చేసి పాదయాత్ర కార్యాచరణ పూర్తిచేశారు. అనంతరం దీనికి ముఖ్య అతిథిగా స్థానిక మాణిక్ ప్రభు సంస్థాన్ పీఠాధిపతి మహారాజ్ను ఆహ్వానించారు.పాదయాత్రకు వచ్చే భక్తులకు ఆహ్వానం పలకడానికి ముందుగా గోధుమగూడా గ్రామస్థులతో చర్చించగా మంచి స్పందన లభించింది. దాంతో చుట్టుపక్కల పాదయాత్ర జరిగే గ్రామాల భక్తులను సంప్రదించి భోజనం, మంచి నీరు తదితర సదుపాయాలను ఏర్పాటు చేశారు.

### ప్రతి సంవత్సరం ధాతల నుండి భారీ స్పందన



ప్రారంభించిన రెండవ సంవత్సరం నుంచే కార్యక్రమ ఏర్పాట్లు అన్నీ భక్తులు, ధాతల సహకారంతో స్వచ్ఛందంగా జరుగు తున్నాయి. భక్తి, సేవా తత్వం కలగలిసి గిరి ప్రదక్షిణ మరింత వైభవంగా మారుతోంది.

### ఈసారి భారిగా భక్తులు వచ్చే అవకాశం

అనంతగిరి గిరి ప్రదక్షిణకు ఈసారి కూడా భారిగా భక్తులు వచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. కాగా అనంతగిరి ఆలయ అధికారులు ఈ పాదయాత్రను అధికారికంగా చేపట్టాలని నిర్వాహకులు, భక్తులు కోరుతున్నారని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచండి:

ఎంపీడీవో తహేరా బేగం ఎంపీ ఓ అత్తినారపు ప్రకాష్

సాంపేట్ జీపీలో అధికారుల పర్యటన.

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించేందుకు అధికారులు సోమార్పేట్ గ్రామ పంచాయతీ లో పర్యటించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను వారు పరిశీలించారు.కమిటీ సభ్యులతో సమావేశం, కీలక ఆదేశాలుతదనంతరం, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పనులను మరింత వేగవంతం చేయాలని, ఇప్పటికే నిర్మాణాలు మొదలు పెట్టని లబ్ధిదారులు తక్షణమే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కమిటీకి కీలక ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. లి నిర్మాణాలను ఇంకా ప్రారంభించని లబ్ధిదారులతో మాట్లాడి, వారికి ఉన్న ఇబ్బందులను తెలుసుకొని, వెంటనే పనులు మొదలయ్యేలా చూడాలని కోరారు.ఈ పర్యటనలో ఎంపీడీవో తాహెరా బేగం, ఎంపీ ఓ అతినారపు ప్రకాష్ పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు వీఓఏ పాల్గొన్నారు. లబ్ధిదారులందరికీ ఇళ్లు త్వరగా పూర్తయ్యేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులు ఈ సందర్భంగా కోరారు.

## జైపూర్ జాతీయ సినీ పురస్కారాలు వంతు సంచలనం

ఉత్తమ చిత్రంగా డాక్టర్ రావుల మోహన్ రెడ్డి వంతు

ఉత్తమ అంటుడిగా డాక్టర్ పిసి ఆదిత్య ఎంపిక

నీలగిరివార్త దిఎల్లారెడ్డి ప్రతినిధి

తెలుగు సినీ రంగంలో నిత్య ప్రయోగశాలి విలక్షణ దర్శకుడు డాక్టర్ పి సి ఆదిత్య శిష్యుడు డాక్టర్ రావుల మోహన్ రెడ్డి దర్శకనిర్మాతగా మారి రూపొందించిన సంచలనాత్మక లఘు చిత్రం వంతు జైపూర్ లో జరిగిన జాతీయ సినీ పురస్కారాలలో ఉత్తమ చిత్రంగా నిలిచింది వంతు చిత్రంలో గల ఏకైక పాత్రలో నటించి అత్యంత ప్రతిభను ప్రదర్శించిన దర్శకుడు డాక్టర్ పి సి ఆదిత్యను ఉత్తమ నటుడిగా ఎంపిక చేశారు ఈ సందర్భంగా ఈవెంట్ సీఈవో అల్కా ప్రజాపతి జైపూర్ నుండి ప్రశంస పత్రాన్ని వంతు దర్శక నిర్మాతలకు పంపించారు. కన్న పిల్లలపై మమకారంతో తమకున్న ఆస్తుల్ని ధనాన్ని పిల్లలకు ఇచ్చిన తర్వాత ఆ తల్లిదండ్రుల చివరి దశ ఎంత దయనీయంగా దిగజారి ఉంటుంది అన్న అంశాల్ని అత్యంత సహజంగా చిత్రీకరించిన వంతు లఘు చిత్రం ఇందులో నటించిన డాక్టర్ పిసి ఆదిత్య నటన ప్రతి ఒక్కరి హృదయాన్ని కదిలిస్తుంది తల్లిదండ్రులకు పట్టెడు అన్నం పెట్టడానికి వంతులు వేసుకునే కొడుకులు ఉన్న ఈ కాలంలో ఈ వంతులకు చిత్రం కొందరికైనా కనువిప్పు కలిగిస్తుందని ఆశిస్తున్నాము. ఇప్పటికే పలు ఫిలిం ఫెస్టివల్స్ లో వంతు ఎన్నో అవార్డులను అందుకుంది. నేడు జైపూర్ జాతీయ సినీ అవార్డులను గెలుచుకుని ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా నటుడు దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్య స్పందిస్తూ తాను ఉత్తమ నటుడిగా అనేక వేదికలపై అవార్డులను అందుకోవడం ఆనందంగా ఉందని ఇవి తనకు మరింత బాధ్యతను పెంచాయని అన్నారు. వంతు దర్శక నిర్మాత డాక్టర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తన గురువు డాక్టర్ పి సి ఆదిత్య గారికి వంతెన గురుదక్షిణ గా ఇవ్వడం తనకి ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో డెస్క్ బెంచ్ లు పంపిణీ

**రహమంతపూర్ ఉన్నత పాఠశాలకు10 డెస్క్ బెంచీలు అందజేత**

**50వేల రూపాయల విలువ గల డెస్క్ బెంచ్ ల దాత**

**తూమ్ ప్రశాంత్ రెడ్డి ఆర్థిక సహాయంతో**

దేవరకొండ నీలగిరి వార్త

దాతల యొక్క దాతృత్వాన్ని పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి అన్నారు. డిండి మండలంలోని రహమంతపూర్ ఉన్నత పాఠశాల లో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తూమ్ బుచ్చిరెడ్డి కుమారుడు తూము ప్రశాంత్ రెడ్డి యుఎస్ఏ వారి ఆర్థిక సహాయంతో 50 వేల రూపాయల విలువగల పది డెస్క్ బెంచ్ లను పాఠశాలకు తూము బుచ్చిరెడ్డి తూము గోవర్ధన్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నల్లమాద నారాయణరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చేతుల మీదుగా పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుందూరు మంజులారెడ్డి , సెక్రెటరీ లకుమారపు మల్లయ్య, జెడ్ సి వనం శ్రీనివాసులు , నల్లగాసు సత్యనారాయణ,మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శేఖర్, రాంబాబు, మంజుల, స్వప్న, బాబు, గ్రామ ప్రజలు శ్రీను, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలోని 73 మందికి విద్యార్థులకు కంటి పరీక్షలు ఆప్తమాలిస్టు హరి నిర్వహించారు.




# ఈనెల 15న స్పెషల్ లోక్ అదాలత్ ను కక్షిదారులు వినియోగించుకోండి

**కక్ష కారణ్యాలతో ఏమిసాధించలేరు**

**రాజీమార్గమే రాజమార్గంఎస్సై బి ప్రవీణ్ కుమార్**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త:
నవంబర్ 12



మునగాల:రాజీ మార్గమే రాజ మార్గమని, సమన్యాయం సత్వర పరిష్కారం అవుతుందని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం, పోలీస్ స్టేషన్ లో ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 15న కోదాడ కోర్టు నందు నిర్వహించే స్పెషల్ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాజీ మార్గమే రాజ మార్గమని అన్నారు. సమయాన్ని,డబ్బులను ఆదా చేసుకోవాలని,కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేమన్నారు. రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లేనని తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందన్నారు. కొట్టుకుంటే ఒకరే గెలుస్తారని, రాజీ పడితే ఇద్దరు గెలుస్తారన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ కేసులలో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు.

# కలెక్టరేట్లో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బూత్ లెవల్ ఏజెంట్ల నియామకం, స్పెషల్ ఇంటెన్సివ్ రీవిజన్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్ కార్యక్రమం, ఓటర్ అవేర్నెస్ , ఎథికల్ ఓటింగ్ అంశాలపై సమగ్రంగా చర్చించారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పార్టీకి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి, ఓటరు జాబితా సవరింపు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు జాబితాలో ఉండేలా, తప్పులు లేకుండా సవరించేందుకు బూత్ లెవల్ ఏజెంట్లు సమన్వయం చేయాలని సూచించారు.అలాగే ఓటర్లలో అవగాహన కల్పించేందుకు, ఓటు హక్కు పవిత్రతను కాపాడేందుకు, ఎథికల్ ఓటింగ్ పై ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. యువత, మహిళలు, కొత్తగా అర్హత పొందిన ఓటర్లు ఎన్నికల జాబితాలో తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల విభాగ అధికారులు , తదితరులు పాల్గొన్నారు.



# గువ్వలగుట్టలో అటవీశాఖ అధికారులపై గిరిజనులు దాడి

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ నియోజకవర్గం లో పోడు భూముల సమస్య మరొకసారి అధికారుల పై దాడితో పోడు భూముల వ్యవహారం పై గిరిజనరైతులు అధికారులపై దాడి చేశారు. చందంపేట మండలం గువ్వల గుట్ట అటవీ ప్రాంతంలో అటవీ భూములకు చూచుకొని వచ్చి సాగు చేస్తున్నారన్న ప్రాథమిక సమాచారంతో ఫారెస్ట్ రేంజ్ అధికారి నేతృత్వంలో గువ్వలగుట్ట ప్రాంతంలో అధికారుల బృందం అడవుల్లోకి వెళ్లారు. అటవీశాఖ అధికారులు భూమిని ఖాళీ చేయమని గిరిజన రైతులను కోరగా తమకు పోడుహక్కులు ఉన్నాయని ఆ భూమి తనని అటవీశాఖ అధికారులతో గిరిజనులు వాదించారు. ఈ క్రమంలో అటవీ శాఖ అధికారులకు గిరిజన రైతులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో ఆ వాగ్వాదం కాస్త అదుపుతప్పి గిరిజనులు ఆవేశంతో కర్రలతో రాళ్లతో అటవీశాఖ అధికారులపై ఒక్కసారిగా దాడి చేయడంతో అటవీ శాఖ అధికారులు గాయపడ్డారు. ఈ దాడిలో దాదాపు 7 అధికారులు గాయపడినట్లు ప్రాథమిక సమాచారం. గాయపడిన వారిని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్నారు.గాయపడిన వారిలో మహమ్మద్ ఖాజా,మోహిత్ కృష్ణ, విష్ణు, సుమన్, కిరణ్ కుమార్, శ్రీనివాస్ కుమార్, చంద్రయ్య లు గాయపడినట్టు సమాచారం. ఇదిలా ఉండగా అటవీశాఖ అధికారులపై దాడి చేసిన గిరిజన రైతులపై సమాచారం అందుకున్న చందంపేట పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి



చేరుకొని అక్కడి పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. గాయపడిన అటవీశాఖ అధికారుల ఫిర్యాదు మేరకు గిరిజనులపై కేసు నమోదు చేసి దాడికి పాల్పడిన వారిని గుర్తించి వారిపై దర్యాప్తు ముమ్మరం చేశారు..

# 22వ రోజు ఘనంగా బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**నైవేద్యం సమర్పించిన బంధనకంటి ద్రోణాచారి (23) పడి గురు స్వామి**

**పాల్గొన్న గ్రామీణ వైద్యుల సంఘ నాయకులు, మునీర్ ఎండి, గోవర్ధన్ చారి**



నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ నవంబర్ 12

మిర్యాలగూడ అయ్యప్ప స్వామి గుడిలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో 22వ రోజు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామివారికి నైవేద్యం బందన కంటి ద్రోణాచారి వారి తనయులు, వెంకటాచారి దంపతులు, నైవేద్యం సమర్పించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆర్.ఎం.పి పి.ఎం.పి సోదరులు రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ సభ్యులు, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు మిర్యాలగూడ మండల కమిటీ, టౌన్ సభ్యులు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి దీవెనలు ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సంఘ నాయకులు, మునీర్, గోవర్ధన్ చారి, ద్రోణాచారి, లు శాసనసభ్యులు బత్తుల గారికి రుణపడి ఉంటామని అన్నారు. 3000 మంది పైగా అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు, శివ స్వాములు, భవాని స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేశిడి శేఖర్ రెడ్డి, గోదాల జానకి రామ్ రెడ్డి, బి ఎల్ ఆర్ బ్రదర్స్, గుడిపాటి నవీన్ తదితరులు పాల్గొన్నారు

# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా

**మహిళల పట్ల ఆసభ్యంగా ప్రవర్తిస్తే**

**చర్యలు తప్పవు**

**ఎస్ఐ ఎం.సంజీవరెడ్డి**

గట్టుపల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి,
నవంబర్ 12:



శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని గట్టుప్పల్ ఎస్సైసంజీవరెడ్డి అన్నారు. నూతన మండలం గా ఏర్పడిన తర్వాత మండలంలో ఇప్పటివరకు 34 కేసులు నమోదైనట్లు బుధ వారం ఏర్పాటు చేసిన మీడియా సమా వేశం లో ఆయన తెలిపారు. శాంతి భద్రతల విష యం లో ఎటువంటి ఆటంకం కలిగిం చకూడదని,.బెల్టు షాపుల్లో మద్యం అమ్మితే చర్యలు తీసుకుంటామన్నారు.బహిరంగంగా ఎవరు మద్యం సేవించకూడదని, యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు.మైనర్ లు వాహనాలు నడపరాదని,ప్రజా రవాణాకు ఇబ్బందులు కలగకుండా రోడ్ల పై వాహనాలు పార్కింగ్ చేయకూడదని చెప్పారు.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పలు ప్రాంతాల్లో దొంగతనాలు జరుగుతున్నందున ఇండ్లలో ఎవరి లేని సమయంలో చోరీలకు పాల్పడుతున్న గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మాధవరం,విజయరాఘవపురం గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల

**వెరిఫికేషన్, పరిశీలిస్తున్న డిప్యూటీ సీఈవో డి శిరీష**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 12

మునగాల: మండలపరిధిలోని మాధవరం, విజయరాఘవపురం గ్రామాలలో మునగాల మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ సీఈవో డి శిరీష, ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్, ఇందిరమ్మ ఇండ్ల ఈ చెక్కర్ వెరిఫికేషన్ ను సందర్శించారు,ఈకార్యక్రమంలో ఏపీవో శైలజ, ఈ.సీ.కళ్యాణ్, మాధవరం,విజయరాఘవాపురం గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఏ అక్షిత, పి ఉపేందర్ రావు,ఎఫ్. ఎ. లు, ఆర్ లింగయ్య, శ్రీదేవి, జి.పి.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి విద్యార్థినికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించిన 15 మంది స్నేహితులు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 12

మునగాల:మండలకేంద్రంలోని దళిత పేద కుటుంబానికి చెందిన లంజపల్లి నాగరాజు కల్పనల కుమార్తె సౌజన్య ఈసంవత్సరం నీట్ పరీక్షలో ఎంబిబిఎస్ ప్రవేట్ కాలేజీలో సిద్దిపేటలోని సురభి మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది. ఫీజు కట్టటానికి ఆర్థికంగా కష్టమవుతుందని పేపర్లలో వార్తలు చూసి స్పందించిన నడిగూడెం మండలం రత్నవరం గ్రామానికి చెందిన మోలుగురు కోటయ్య సార్ కుమారుడు రవి కిరణ్ మొలుగూరి వారు అమెరికాలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ వారు మరియు వారి 15 మంది స్నేహితులతో కలిసి లక్ష రూపాయల ఆర్థిక సాయం నందిగామ రామారావు కరుణల ద్వారా చెక్కుని అందజేశారు.చెక్కును తీసుకున్న సౌజన్య మాట్లాడుతూ... నాకు ఆర్థికంగా సాయం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వకంగాకృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఇరుగు ఉదయ్ లంజపల్లె ముత్తయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు లంజపల్లి శ్రీను, నాగేశ్వరరావు శివయ్య సుమంత్, గుణశేఖర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# అసంపూర్తిగా ఆగిపోయిన కలకోవపల్లె దావకాన బిల్డింగ్ పనులు

**తక్షణమే ప్రభుత్వం స్పందించి పల్లె దావకాన బిల్డింగ్ పనులను పూర్తి చేయాలి**

**బీ.సీ.నాయకులుమండవ లక్ష్మీనారాయణ గౌడ్**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 12

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో పల్లె దావకాన బిల్డింగ్ పనులు పూర్తికాకుండానే మధ్యలోనే ఆగిపోయిన పల్లెదావకాన బిల్డింగ్ పనులు, గత మూడు సంవత్సరాలుగా పనులు చేపట్టకుండాపనులుఆగిపోయాయి ఇప్పటికైనాఅధికారులు స్పందించి బిల్డింగు పనులు మొదలుపెట్టి పూర్తి చేసి కలకోవ గ్రామప్రజలకు అందజేయాలని కలకోవ గ్రామానికి చెందిన బీ.సీ.నాయకులు మండవ లక్ష్మీనారాయణ గౌడ్, ఓ ప్రకటనలో తెలిపారు.





# ఖమ్మం జిల్లా పాలేరు

## సమయపాలన పాటించని నేలకొండపల్లి పశువైద్యాధికారి

## ఆందోళనలో పశుపోషణదారులు.

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం..

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ఉన్న పశు వైద్యశాలలో వైద్యాధికారి శ్రీనివాస్ రావు సమయ పాలన పాటించడం లేదని రైతులు ఆరోపించారు. మండల కేంద్రానికి చెందిన పాడి రైతులు పశువులను వచ్చిన రోగాల గురించి వైద్యశాలకు వెళితే అక్కడ తాళం వేసి ఉందని రైతులు తెలిపారు. ప్రజాప్రతినిధులు ఆయనకు సపోర్ట్ చేయడంతో వైద్యాధికారి ఇష్టా రీతిగా వ్యవహరిస్తున్నారని రైతులు చెబుతున్నారు. వైద్యుడు సమయానికి రాకపోవడంతో చేసేది ఏమీ లేక ప్రైవేటు పశువైద్య మెడికల్ షాపులలో మందులు కొనుగోలు చేసి వాటికి ప్రథమ చికిత్స చేస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ పశు వైద్యాధికారులు ప్రయివేటు మెడికల్ షాపులకు సిఫారసు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పశు వైద్యశాల నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నప్పటికీ మండల స్థాయి అధికారులు నీరుకాస్తున్నారు. అయినా స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా అధికారులకే వత్తాసు పలుకుతూ చోద్యం చూస్తున్నారు. పాడి రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా ఎవరు కూడా పట్టించుకోవడంలేదని రైతులు ఆరోపిస్తు న్నారు. పశు వైద్యాధికారి సమయపాలన పాటించి ఉదయం పశువులకు చికిత్సలు చేయాలని కోరుతున్నారు. 1962 వాహనానికి ఫోన్ చేస్తే కూడా ఎలాంటి స్పందన లేకపోవడంతో రైతులు వైద్యుల కోసం ఎదురు చూసిన అవసరం ఏర్పడుతుంది. ఉదయం



లేచి చూస్తే డాక్టర్ లేకపోవడంతో పశువులు మరణాలు ఎక్కువవుతున్నాయని రైతులు తెలిపారు. ఇకనైనా స్థానిక ప్రజాప్రతినిధిని స్పందించి డాక్టర్ ను మందలించి సమయపాలన పాటించే విధంగా చేయాలని రైతులకు కోరుతున్నారు...

# జంక్షన్ల అభివృద్ధి పనులను వెంటనే మొదలుపెట్టండి

## నగర మేయర్ గుండు సుధారాణి.

## ఉర్సు గుట్ట,హన్మకొండ చౌరస్తా,సెంట్రల్ లైబ్రరీ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జంక్షన్ల అభివృద్ధి పనులను వెంటనే మొదలుపెట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరం లో నూతనం గా ఉర్సు గుట్ట,హన్మకొండ చౌరస్తా సెంట్రల్ లైబ్రరీ ప్రాంతాల్లో జంక్షన్ లు ఏర్పాటు చేయనున్న నేపథ్యం లో బుధవారం మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్ధవంతం గా ఏర్పాటు చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగర పరిధి లో జంక్షన్ ల ఏర్పాటు కు అనుమతులు మంజూరు ఐన నేపథ్యం లో క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన కోసం సందర్శించడం జరిగిందని. అట్టి పనులను వెంటనే చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను మేయర్ ఈ సందర్భం గా ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఎస్ఈ సత్యనారాయణ ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈఈ సంతోష్ బాబు డిఈ రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# నగరం లో ఆసియన్ అభివృద్ధి బ్యాంకు ప్రతినిధుల పర్యటన

## ముంపు ప్రాంతాల, నాలా స్థితిగతులను పరిశీలించిన ప్రతినిధుల బృందం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యం లో నగరం లో చాలా ప్రాంతాలు ముంపుకు గురయి ఆస్తి నష్టం జరిగిన నేపథ్యం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో పాటు ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ (ఏ డి బి) ప్రతినిధుల బృందం బుధవారం బల్దియా పరిధి హన్మకొండ లోని లష్కర్ సింగారం వరంగల్ పరిధి లోని ఖిలా వరంగల్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో నాలా స్థితి గతులను పరిశీలించారు.
ఈ సందర్భం గా ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ (ఏ డి బి)ప్రతినిధి జితేంద్ర వరద ముంపు ప్రాంతాలలో ఎలాంటి చర్యలు చేపడితే ఉపయుక్తంగా ఉంటుందో అధికారులను అడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ప్రపంచం లోని చాలా దేశాల్లో వరద ముంపు ప్రకృతి విపత్తులు జరిగినపుడు ఆర్థిక పురోగతి అందించడానికి కృషి చేస్తుందని, ఐదు, పది సం.ల కోసం చేపట్టాల్సిన చర్యలను ఏ డి బి స్థానిక సంస్థలకు సూచిస్తుందని, విపత్తుల ద్వారా దెబ్బతిన ప్రాంతాలను పునరుద్ధరించడం తో పాటు స్థానికులకు పునరావాసం కల్పించడానికి తగు చర్యలు చేపడుతుందని. నాలా పక్కన నివాసం ఉంటున్న ప్రజలు వరదల వల్ల ఏవిధంగా ప్రభావితం అయ్యారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ( కుడా) మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశం లో బల్దియా, ఇరిగేషన్ , కుడా రెవిన్యూ విభాగాల అధికారులతో మాట్లాడి వరద వల్ల ప్రభావితం ఐన ప్రాంతాలు



జరిగిన నష్టం తాలూకు సమాచారాన్ని అందుకు గల కారణాలను అడిగి తెలుసుకొని ఆయా విభాగాలు సమగ్ర సమాచారాన్ని అందించాలని వరదల వల్ల నష్టం తో పాటు ప్రజల ఉపాధి అవకాశాలు, జీవన ప్రమాణాలు దెబ్బతినే అవకాశం ఉంటుందని ఇందుకోసం అన్ని అంశాలు పరిగణ లోకి తీసుకొని ఏ డి బి ద్వారా తగు చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి బల్దియా ఎస్ ఈ సత్యనారాయణ ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఇరిగేషన్ డి ఈ లు హర్షవర్ధన్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఉచిత ఇంటర్ విద్య కైవసం

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం...



ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండల :ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కూడ ప్రతిభ లో ఏమాత్రం తీసిపోరని నిరూపిస్తూ, నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం. రక్షిత, సదిశ ఫౌండేషన్ నిర్వహించిన పరీక్షలో ఉచిత ఇంటర్మీడియట్ సీటును సాధించింది...ప్రతిష్టత్మకమైన సదిశ ఫౌండేషన్, 2025-26 విద్య సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ లో ఉచిత విద్య అందించేందుకు ఇటీవల ప్రవేశ పరిక్షను నిర్వహించింది. ఈ పరీక్షలో నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి హాజరైన విద్యార్థిని ఎం. రక్షిత (భాస్కరాచారి) అత్యధిక మార్కులు సాధించి 2025-26 విద్య సంవత్సరానికి గాను ఉచిత ఇంటర్మీడియట్ సీట్ ను గెలుచుకుంది.కాగా సదిశ ఫౌండేషన్ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద, ప్రతిభవంతులైన విద్యార్థులకు ఉచిత విద్య అందించాలనే లక్ష్యంతో కృషి చేస్తోంది. ఈ పరీక్షలో ప్రతి ఏటా దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 79 మంది విద్యార్థులకు ఉచిత ఇంటర్ విద్య ను అందిస్తుంది గత విద్య సంవత్సరం 2024-25 కు గాను వయ్. పూజా పల్లవి కృష్ణమూర్తి) సదిశ ఫౌండేషన్ ద్వారా శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో ఉచితంగా విద్య ను అభ్యసిస్తుంది. అదే ఉత్సాహంతో 2025-26 సంవత్సరానికి గాను రాష్ట్రం లోని ఉత్తమ 79 విద్యార్థుల లో ఒకరిగా నిలిచింది రక్షిత. ఈ సందర్భ%శీ%గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రమేష్,ఉపాధ్యాయిని ఉపాధయులు, విద్యార్థినిని, ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థినిని ఉత్తమంగా తీర్చిదిద్దిన గణిత ఉపాధ్యాయులు ఏ. శంకర్ లను కొనియాడారు...

# యువతి యువకుల్లో వివేకానందుని స్ఫూర్తిని నింపాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పోతన ఆడిటోరియంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో భాగంగా స్వామి వివేకానందుని జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి లు పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూల మాలలు సమర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద యువతి యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత దేనికి భయపడ కూడదని, ప్రతి సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.తల్లిదండ్రులను గౌరవించి ప్రేమ చూపాలని, యువతీ యువకుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని , ఈ క్రీడల్లో పోటీల్లో పాల్గొనే పిల్లల్లో ఆత్మస్థిత్యం ఎక్కువగా ఉంటుందని, విద్యార్థి దశ నుండి క్రీడలు పిల్లలకు ఎంతో మేలుచేశాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.క్రీడల్లో గెలుపొందిన పిల్లలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. చదువుతోపాటు ఆటలు పోటీల్లో రాణించాలని దాని వలన మనసుకేంతో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని ఇస్తాయని అదే విధంగా ఇక్కడ గెలిచిన యువతి యువకులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి వరంగల్ కి కీర్తి కిరీటాన్ని నిలబెట్టాలని అన్నారు.జరిగిన ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ జి సంధ్యారాణి



జిల్లా యువజన క్రీడల అధికారి అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ భుజంగారెడ్డి సైన్స్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, జాతీయ యువజన అవార్డు గ్రహీత శ్రీకాంత్ మరియు జాతీయ జానపద కళాకారుడు ఆకులపల్లి కరుణాకర్ రాజేందర్ మౌనికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నాగేష్, రాజేందర్ రెడ్డి, చిరంజీవిలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

# మాదక ద్రవ్యాల నివారణ పట్ల అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా నార్కోటిక్ కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మాదక ద్రవ్యాల రవాణా నియంత్రణ నివారణ పట్ల అవగాహన కల్పించాలి సంబంధిత అధికారులను ఆదేశించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కాలేజీల, ప్రాంగణంలో విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాల విక్రయ దారులను కనిపెట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.అదేవిధంగా జిల్లాలో స్ఫూర్తి కార్యక్రమంలో నార్కోటిక్ అధికారులను భాగంచేసి విద్యార్థిని విద్యార్థులకు అవేర్నెస్ కల్పించాలని అన్నారు.ప్రస్తుత విద్యార్థులు రేపటి బావిభారత పౌరులుగా తీర్చిదిద్దుటకు విద్యాలయాలు, సమాజం మంచి మార్గం నిర్దేశకాలు అవ్వాలని, అందుకు సంబంధిత శాఖల అధికారులు,టీచర్లు,తల్లిదండ్రులు బాధ్యత తీసుకొని వారి రోజువారి దినచర్య ఆధారంగా వారి ప్రజ్ఞను అంచనావేసి వారిని భవిష్యత్ తరాలకు. వారసులు గా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలోని ట్రస్పోర్ట్ శాఖలు రైల్వే ,బస్సు స్టాండ్స్ ఏరియాలను తరచూ పోలీసులు పెట్రోలింగ్ చేసినట్లు అయితే మత్తు పదార్థాల నివారణ అరికట్టవచ్చున్నారు.పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం మత్తు పదార్థాలు రవాణా లో పెట్రోలింగ్ చేయాలని ,స్కూల్స్కాలేజీల లోని కూడా తరచూ అవేర్నెస్ కల్పించాలని డీసీపీ ఈస్ట్ జోన్ అధికారి అంకిత్ కుమార్ సక్వాల్ సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏసిపి వరంగల్ శుభం, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట ఏసీపి నరసయ్య, బి రమేష్ చందర్, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ ప్రకాష్, డాక్టర్ భరత్ కుమార్ సైకాలజిస్ట్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి



## జర్పుల సింధుకు రూ. 1.75లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నీలగిరి వార్త కూసుమంచి మండలం....

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం కూసుమంచి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు గ్రామాల్లోని బాధిత కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు.ధర్మతండాకు చెందిన జర్పుల సింధు అనారోగ్యంతో



బాధపడుతుండగా గతంలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక చొరవతో రూ. 1.75 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సహాయం అందించినందుకు ఈ సందర్భంగా వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా మంగళితండాకు చెందిన బానోత్ మంగ్యా నాయక్, ధర్మతండాకు చెందిన ధరావత్ రామోజీ నాయక్, చేగొమ్మ గ్రామానికి చెందిన బొలికొండ శ్రీనివాస్ తండ్రి, చిర్రా పెద్ద వెంకన్న మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు.మంగళితండాలో విద్యుత్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ప్రజల కష్టసుఖాల్లో తాను ఎప్పుడూ అండగా ఉంటానని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుంటుందని మంత్రి పొంగులేటి భరోసా ఇచ్చారు....

# డిజిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న

వరంగల్ పోలీస్ కమీషనరేట్ పి. ఆర్. ఓ మన్నవ మోహన కృష్ణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ పోలీస్ సురక్ష ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ పి. ఆర్. ఓ లకు హైదరాబాద్ సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహించిన పి. ఆర్. ఓ శిక్షణ శిబిరంలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పి.ఆర్.ఓ మన్నవ మోహన కృష్ణ అభినందిస్తూ రాష్ట్ర తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఐజీ యం. రమేష్ రెడ్డితో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణ వైద్యమండలి తనిఖీల్లో ఇద్దరు నకిలీ డాక్టర్ల గుర్తింపు

వరంగల్ కరిమాబాద్ ప్రాంతం లో విచ్చవిడిగ నకిలీ వైద్యులు

అగమ్య గొచరంగ ప్రజారోగ్యం.

అడ్డగోలుగా ఇంజెక్షన్స్ వేస్తూ ప్రజలతో చెలగాటం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ వైద్య మండలి చైర్మన్ డా కె. మహేష్ కుమార్ రిజిస్ట్రార్ డా డి. లాలయ్య కుమార్ ఆదేశాల మేరకు నకిలీ వైద్యులు ఆర్ఎంపీ రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్స్ పై తనిఖీలు ఇద్దరు నకిలీ వైద్యులు పట్టుబడ్డారు వైద్యవృత్తి పవిత్రతను కాపాడడం, ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడం లక్ష్యంగా తెలంగాణ వైద్య మండలి యాంటీ-క్వాకరీ కమిటీ చర్యలు వేగవంతం చేసింది. 11 నవంబర్ 2025 న వరంగల్ నగరంలోని కరీమాబాద్ ప్రాంతంలో నకిలీ వైద్యులపై తనిఖీ చేసి ఇద్దరు క్వాక్స్‌ను పట్టుకున్నారు. వీరు ఎటువంటి వైద్య అర్హతలు లేకుండా ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతూ ప్రమాదకరమైన ఇంజెక్షన్లు వేస్తున్నట్లు గుర్తించి శాస్త్రియ పరమైన ఆధారాలు అధికారులు సేకరించారు. పట్టుబడిన నకిలీ వైద్యులు/ రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్స్/ క్వాక్స్ :గడ్డం హరీగత 4 నెలలుగా నకిలీగా ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నడుపుతూ గర్భిణీ స్త్రీలకు వైద్యుల సలహా లేకుండా స్టెరాయిడ్ ఇంజెక్షన్లు వేస్తూ ప్రజల ప్రాణాలతో ఆటలాడు తున్నాడు. గడ్డం శ్రీనివాస్ 15 -20 సంవత్సరాలుగా మెడికల్ ప్రాక్టీస్ చేస్తూ వంటి ప్రమాదకర ఇంజెక్షన్లను నిర్దేశం లేకుండా వాడు తున్నాడు. ఇతనికి స్వయంగా వినికిడి సమస్య ఉండగా రోగులను ఎలా చికిత్స చేస్తాడో అనేది ఒక పెద్ద ప్రశ్న. ఈ తనిఖీలలో డా. నరేష్ కుమార్ వేములపల్లి సభ్యుడు/ చైర్మన్, పబ్లిక్ రిలేషన్స్ కమిటీ ), డా. ఎస్. శిరీష్ కుమార్, డా. ఎం. దిలీప్ కుమార వైద్య మండలి లీగల్ యాంటీ-క్వాకరీ కమిటీ, వరంగల్ శాఖ సభ్యులు పాల్గొన్నారు. వరంగల్ , హన్మకొండ జిల్లా క్లినిక్ రిజిస్ట్రేషన్ అథారిటీ అయిన కలెక్టర్ గారికి గతంలో జిల్లాలో కేసులు అయిన 53 మంది నకిలీ వైద్యుల సెంటర్స్ సీజ్ చేసి తగు చర్యలు తీసుకోవాలని రిజిస్టార్ డా లాలయ్య కుమార్ ద్వారా గత వారం సిఫార్సు చేసారని తెలియ చేశారు. వీరిద్దరిపై తెలంగాణ మెడికల్ ప్రాక్టిషనర్స్ రెగ్యులేషన్ యాక్ట్ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయబ డుతాయి . సంబంధిత పోలీస్ స్టేషన్లో నమోదు చేసి న్యాయ పరమైన చర్యలు చేపడుతారు. చట్ట ప్రకారం 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు 10 లక్షల వరకు జరిమానా విధించవచ్చు. స్టెరాయిడ్లు, యాంటీ బయోటిక్స్, నొప్పి మందుల దుర్వినియోగం వల్ల ప్రమాదాలు స్టెరాయిడ్‌లను నిర్దేశం లేకుండా వాడడం వలన రోగనిరోధక శక్తి తగ్గిపోవడం, షుగర్ పెరగడం, గర్భిణీ స్త్రీలలో ప్రమాదకర ఫలితాలు రావచ్చు. యాంటీబయోటిక్స్ అజాగ్రత్తగా వాడడం వల్ల యాంటీబయోటిక్ రెసిస్టెన్స్ పెరిగి భవిష్యత్తులో సాధారణ ఇన్ఫెక్షన్లు కూడా చికిత్సకు స్పందించవు. నొప్పి మందులు, ఇంజెక్షన్లు వంటి నిర్దేశం లేకుండా వాడడం వల్ల కిడ్నీ, కాలేయ నష్టం కలుగుతుంది. తెలంగాణ వైద్య మండలి ప్రజలకు విజ్ఞప్తి ఎలాంటి అర్హత లేని వ్యక్తుల వద్ద వైద్యం చేయించుకోవద్దు. మీ ఆలోపతీ వైద్యుడు చదివి ఉన్నాడా లేదా మరియు సంబంధిత స్పెషలిస్ట్ నిపుణుడు అయినట్లు ధృవీకరించుకోండి. నకిలీ వైద్యులు అయిన ఆర్ ఎం పి /రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్స్ /పి ఎం పి లు ఇంజెక్షన్స్ వేయడం కాని, అబార్షన్లు చేయడం కాని గుర్తిస్తే వెంటనే నెంబర్ 9154382727 కి వాట్సాప్ ద్వా రా సమాచారం ఇవ్వండి. ప్రజల ఆరోగ్యమే మా ప్రాధాన్యం నకిలీ వైద్యులకి కి చోటు లేదు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో

వరంగల్ మహా నగరపాలక సంస్థ విఫలం.

ప్రముఖ సామాజికవేత్త కేడల ప్రసాద్, ప్రజా సంఘాల నాయకులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

విష పాముల బారినుండి ప్రజలను మున్సిపాలిటీ వారే రక్షించాలి కేడలప్రసాద్ మరియు వివిధ ప్రజా సంఘాల డిమాండ్. ఒక పత్రికా ప్రకటనలో ప్రసాద్ మాట్లాడుతూ మహా నగరంలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోవడం గత వర్షాకాలంలో పడిన భారీ వర్షాల కారణంగా భూగర్భ జలాలు నిండుగా ఉండడం వల్ల పాముల పుట్టల్లో కి నీరు చేరి పుట్టలు చెడిపోవడం వల్ల ప్రస్తుత చలి కాలం వల్ల పిచ్చి చెట్లు ఏపుగా పెరిగిన పొదలలోని కాల నాగులు, విష పాములు ఇండ్లలోకి చొరబడుతూ ఉన్నాయని, ప్రభుత్వ అధికారులు స్పందించి రోడ్ల కు ఇరువైపుల పెరిగిన పిచ్చి చెట్లను యుద్ధ ప్రాతిపదికన చదును చేయించాలని, నివాస ప్రాంతాల మధ్యలో ఉన్న ఖాళీ ప్లాట్లను మున్సిపాలిటీ వారే చదును చేయించి ప్రజలను విష పాముల బారినుండి రక్షించాలని ప్రసాద్ అన్నారు. కావున మిత్రులారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి... విష పాముల బారినుండి మిమ్మల్ని మీరే రక్షించుకోండి ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు ఈ పత్రికా సమావేశంలో పెండ్లి అశోక్ బాబు, మైద సంజీవ, ఎండి సలీం, దామెరకొండ కొమురయ్య, రౌతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల డిగ్రి కళాశాలలో జన్ శిక్షణ్ సంస్థాన్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం

స్వయం ఉపాధి శిక్షణా తరగతులు ప్రారంభం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ వరంగల్ తూర్పు కళాశాల నందు జన్ శిక్షణ్ సంస్థాన్ స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం వరంగల్ వారి ఆధ్వర్యంలో 1.ఫ్రంట్ ఆఫీస్ అసిస్టెంట్, 2.ఆఫీసు అసిస్టెంట్, 3.ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, 4.బ్యూటీషియన్ ట్రైనింగ్, అనే ఈ నాలుగు కోర్సులను విద్యార్థుల్లో వృత్తి విద్యా నైపుణ్యాలను మెరుగుపరచుటకు గాను జన్ శిక్షణ్ సంస్థాన్ వారు ప్రారంభిస్తున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా? వి.రాధిక తెలిపారు. ఈ కార్యక్రమంలో జె.ఎస్.ఎస్ డైరెక్టర్ ఎం.డి ఖాజా మసియోద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులలో అకడమిక్ విద్యతో పాటు స్వయం ఉపాధి రంగాలకు సంబంధించిన వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలనీ, స్వయం సమృద్ధిని సాధించేందుకు ఇవి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోర్సు ప్రారంభించుటకు గాను అవసరమైన రికార్డ్ బుక్స్, బ్యూటిషన్ కోర్స్ కు సంబంధించిన వస్తు సామాగ్రిని విద్యార్థులకు సంస్థ వారందజేశారు. పాల్గొన్న వారిలో డాక్టర్ తిరుపతి భూక్య ప్రోగ్రామ్ ఆఫీసర్, పి రాజు అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్, కె.సుజిత్ అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ జె.సుప్రియ, అర్షియా అంజుమ్ రిసోర్స్ పర్సన్ లు ఉన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.స్రవంతి, కళాశాల స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ పి. వీణ లతో పాటు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులందరూ పాల్గొన్నారు.



# ఈనెల 22న ఏఐబిఇ నమూనా పరీక్ష

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 12:

న్యాయవాదుల అర్హత కోసం త్వరలో జరగనున్న అఖిల భారత బార్ ఎగ్జామ్ (ఏఐబీఈ) లో ఉత్తీర్ణులు అవటానికి సాధనలో భాగంగా నమూనా పరీక్ష ను ఈనెల 22వ తేదీన మానీర్ కాలేజ్ అప్ లా నందు నిర్వహించబడుతుందని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ (ఐఏఎల్) ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావులు తెలియజేశారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణంలో ఏఐబీఈ మాక్ టెస్ట్ ఎన్రోల్మెంట్ కోసం ఆన్లైన్ లింకును వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా న్యాయవాద వృత్తులోకి ప్రవేశించిన వారు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయాలంటే ఏఐబీఈ పరీక్ష ఉత్తీర్ణులవటం తప్పనిసరి అన్నారు . అందుకోసం ఆల్ ఇండియా బార్ అసోసియేషన్ వారు ప్రతి సంవత్సరంలో రెండుసార్లు ఏఐబీఈ పరీక్ష నిర్వహిస్తారన్నారు. న్యాయవాద పట్టా పొందినవారు రెండు సంవత్సరాల లోపు ఉత్తీర్ణుల అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అత్యంత కఠినంగా ఉండే ఈ పరీక్షలో ఉత్తీర్ణులు అవ్వాలంటే కష్టతరమన్నారు. దీన్ని సులభతరం చేయడానికి నమూనా పరీక్షను ఖమ్మం జిల్లా కేంద్రంలోని మానేరు కాలేజ్ ఆఫ్ లా నందు ఈనెల 22వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహించబడుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారు తోపాటు ముమ్మడి సతీష్ 9100999344, ఎండి పర్వేజ్ 9700683404, రేగళ్ల రాకేష్ 9959913729, యు తదితరులకు ఫోన్లు ద్వారా నమోదు చేసుకోవచ్చన్నారు. పరీక్ష రాయదలచిన వారు ఉదయం 10 గంటల వరకు నేరుగా కళాశాలకు వచ్చి నమోదు కూడా చేసుకోవచ్చు అన్నారు.



# మహా రుద్ర యాగ మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం పరకాల పట్టణ కేంద్రంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నందు నవంబర్ 17వ తారీకు సోమవారం నాడు నిర్వహించనున్న మహా రుద్ర యాగ ఏర్పాట్లను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, నిర్వాహకులు, సేవా సంస్థల ప్రతినిధులతో ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం యాగ శాల, భక్తుల వసతి, పార్కింగ్, తాగునీటి, ఫైర్ సేఫ్టీ,అన్నదానం,వంటి సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు యాగం ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన సహకారాలు అందజేస్తానని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో ఈ మహారుద్రయాగ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.



# మెడికల్ కళాశాలలో వైట్ కోట్ వేడుకల్లో పాల్గొన్న

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య.

వినయంతో, కరుణతో వైద్య సేవలు అందించాలి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వైద్య వృత్తి కేవలం విజ్ఞానమే కాదు, మానవతా విలువల సమ్మేళనమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ వైద్య కళాశాలలో బుధవారం నిర్వహించిన వైట్ కోట్ వేడుకలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కావ్య మాట్లాడుతూ, వైట్ కోట్ కేవలం దుస్తులు కాదు, అది బాధ్యతకు ప్రతీక అన్నారు. భూపాలపల్లికి మెడికల్ కాలేజ్ ఒక మనిహారం అన్నారు. అన్ని రకాలుగా అనువైన భూపాలపల్లి వంటి ప్రాంతంలో విద్యార్థులు సీటు వస్తే సంతోషించాలన్నారు. తెలంగాణలో వైద్య విద్య విస్తరణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనమని ఎంపీ పేర్కొన్నారు. రోగి శరీరాన్ని మాత్రమే కాదు, మనసును కూడా నయం చేయడం వైద్యుడి కర్తవ్యం అన్నారు. సాంకేతికత ఎంత ఎదిగినా, రోగి మాట విని అతని బాధను అర్థం చేసుకునే సహనం కోల్పోవద్ద అని సూచించారు. తాను వైద్యురాలిగా ప్రారంభించి ప్రజా సేవా మార్గంలో అడుగుపెట్టిన అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. దయ, వినయం, కరుణ వైద్య వృత్తి పునాది కావాలన్నారు. అనంతరం ఎంపీ డా.కడియం కావ్య విద్యార్థులకు వైట్ కోట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, %ఖుర్రా% ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ రాజేష్ ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి

జర్పుల సింధుకు రూ. 1.75లక్షల చెక్కు అందజేత

కూసుమంచి, నీలగిరి వార్త నవంబర్ 12:

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం కూసుమంచి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు గ్రామాల్లోని బాధిత కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. ధర్మతండాకు చెందిన జర్పుల సింధు అనారోగ్యంతో బాధపడుతుండగా గతంలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక చొరవతో రూ. 1.75 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సహాయం అందించినందుకు ఈ సందర్భంగా వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మంగళితండాకు చెందిన బానోత్ మంగ్యా నాయక్, ధర్మతండాకు చెందిన ధరావత్ రామోజీ నాయక్, చేగొమ్మ గ్రామానికి చెందిన బొలికొండ శ్రీనివాస్ తల్లి, చిర్రా పెద్ద వెంకన్న మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. మంగళితండాలో విద్యుత్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ప్రజల కష్టసుఖాల్లో తాను ఎప్పుడూ అండగా ఉంటానని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుంటుందని మంత్రి పొంగులేటి భరోసా ఇచ్చారు.



# నగరంలో సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొని

## చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన

గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తాళ్ల పెల్లి జైపాల్ తల్లి తాళ్ల పెల్లి సంతోషా సంవత్సరికం లో పాల్గొని చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించిన వరంగల్ గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.



# హలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభవిజయవంతం చేద్దాం

### జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడిలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు నీరటి శ్రీనివాస్' అన్నారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్లా జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద, ఢిల్లీలో జరిగే రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు లిపిల్లిసు ధాకర్ అంజయ్య ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు. ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహా నాడు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ మేడి అంజయ్య, జిల్లా అధ్యక్షులు నీరటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కిషోర్ మూలే, చందుర్తి మండల అధ్యక్షులు ఆశీనిపర్తి యేసుకుమార్, మూడపల్లి మాల సంఘం అధ్యక్షులు సిరిగిరి కాంతారావు సంటి ప్రవీణ్ సభ్యులు పంబ ప్రభాకర్ కిరణ్ కుమార్. నీరటి సంటి. నవీన్ మాల సంఘం శాత్రాజపల్లి అధ్యక్షులు పాశం. కిషన్, గౌరవ అధ్యక్షులు మూలే మునిందర్ కార్యవర్గ చేర్ల సుదీర్, చేర్ల బాలాచందర్, కపిల్లా సుధాకర్ తిమ్మాపూర్ తమ్మడి దేవరాజ్ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ బొల్లుమాళ్ళ సదానందం జిల్లా నాయకులు దామెర సత్యం వివిధ గ్రామాల మాల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పోలంపల్లి లో బండి సంజయ్ సైకిల్ ల పంపిణి

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్ లను బుధవారం పోలంపల్లి పాఠశాలలో పంపిణి చేసారు.స్థానిక బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన బిజెపి మండల అధ్యక్షులు జగదీశ్వర చారి మాట్లాడుతూ సైకిల్ లే కాకుండా 10 వ తరగతి వారి పరీక్ష ల ఫీజు లను కూడా కేంద్ర మంత్రే చెల్లించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు.సైకిల్ లతో పాటుగా విద్యార్థుల పరీక్ష ఫీజులను చెల్లిస్తున్నటువంటి కేంద్ర మంత్రి బండి సంజయ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇంచార్జ్ మండల విద్యాధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ఉపాధ్యాయ సిబ్బంది, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు వొద్నాల రవీందర్,పడాల శ్రీనివాస్ గౌడ్,పడాల సారయ్య, రాపర్తి రవీందర్, బుడిగే మహేష్,బుడిగే నరేష్, కాశవేణి రాజు,పచ్చిమట్ల మల్లయ్య, పడాల తిరుపతి,రేగూరి సుగుణాకర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రెడ్డి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### విద్యార్థుల ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

### వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



పేద విద్యార్థులకు మెరుగైన విద్య, అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతా లక్ష్యంగా పని చేస్తున్నామని, విద్యార్థుల ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు బుధవారం వేములవాడ మండలం లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల గురించి, మరియు విద్య యొక్క ప్రాముఖ్యత, బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమనీకి రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర బాలలహక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ శ్రీమతి మర్రిపల్లి చందన గారితో కలిసి పాల్గొన్నారు.

# నూతన వస్త్రాలంకరణ వేడుకలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లెలో జరిగిన పొన్నాల సరోజ-మల్లేశం కూతురు సాయి ప్రసన్న నూతన వస్త్రాలంకరణ వేడుకలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు గడ్డం శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ నల్ల సతీష్ రెడ్డి, సాయి గౌడ్ వీరేందర్,పొన్నాల మల్లేశం పొన్నాల నిహాల్, పొన్నాల వెంకటేష్ పొన్నాల ప్రశాంత్ వనపర్తి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ రాజన్న ( భీమన్న )ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవా దాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు 22 అక్టోబర్ బుధవారం నుండి 20 నవంబర్ గురువారం వరకు సా మూహిక కార్తీక దీపోత్సవం కార్యక్ర మాలు ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం 22 వ రోజు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ ఈఈ రాజేష్ జ్యోతి ప్రజ్వలన చేసి సాం స్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు కార్తీక మాస పర్వది నాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూ హిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు మరియు ఆలయ ఉద్యోగులు చేతుల మీదుగా వాయనం పసుపు కుంకుమ అక్షింతలు గాజులు స్వామివారి ఫోటోను అందజేయడం జరిగినది వారి వెంట ఏఈఓ శ్రావణ్ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, జూనియర్ అసిస్టెంట్ కూరగాయల శ్రీనివాస్ నరాల రాజు ఆలయ ఉద్యోగులు అర్చకులు వేద పండితులు ఉన్నారు.

# వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చి దోపిడీకి గురైన దంపతులు

### ఆటో డ్రైవర్, మరో వ్యక్తి దౌర్జన్యం

### 2.5 తులాల బంగారం అపహరణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన దంపతులు ఆటో డ్రైవర్ మరియు అతని అనుచరుడి చేతిలో దారుణంగా దోపిడీకి గురయ్యారు. వారి మెడలోని బంగారు పుస్తెలతాడును లాక్కొని, డబ్బును అపహరించి పారిపోయారు. కామారెడ్డి జిల్లా, రామరెడ్డి మండలం, అన్నారం గ్రామానికి చెందిన దేవుపల్లి బుధవ్వ మరియు ఆమె భర్త చంద్రయ్య బుధవారం రాజన్న దర్శనానికి వచ్చారు. దర్శనం అనంతరం వారు నాంపల్లి టెంపుల్‌కు వెళ్లడానికి తిప్పాపూర్ నుండి ఆటోలో ఎక్కారు. ఆటో డ్రైవర్, మరో వ్యక్తి కలిసి నాంపల్లి వైపు కాకుండా ఆటోను మరోవైపు తీసుకువెళ్లారు. అక్కడ ఆ దంపతులను “చంపుతాము” అని బెదిరించి, బుధవ్వ మెడలోని 2.5 తులాల బంగారు పుస్తెలతాడు మరియు రూ. 2,000 నగదును లాక్కొని పారిపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. రూరల్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సై రామ్మోహన్ కేసును దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు నిందితులను గుర్తించి పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు.




# రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన డిఐఈఓ గా సిహెచ్ శరత్ కుమార్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్ విద్యాధికారిగా ప్రస్తుతం పని చేస్తున్న వై. శ్రీనివాస్ ఆన్ డ్యూటీ పైన ఇంటర్మీడియట్ బోర్డ్ కి బదిలీ కావడంతో వేములవాడ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న సిహెచ్. శరత్ కుమార్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్ నూతన విద్యాధికారిగా బుధవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ మరియు వేములవాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.





# ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అర్ధరాత్రి దర్శనాలు నిలిపివేయాల్సిన అవసరమేంటి

### బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామక్రిష్ణ

### బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ రాజన్న దేవాలయన్ని హుటాహుటిన దర్శనాలు నిలిపివేయడమేంటని దేవాలయ అధికారుల తీరుపై మండిపడ్డారూ వేములవాడ రాజన్న ఆలయం మూసివేత నేపథ్యంలో వేములవాడ బిజెపి సీనియర్ నాయకులు ప్రతాపరామకృష్ణ ఆలయం ముందు బుధవారం మాటాడుతూ అభివృద్ధికి బిజెపి పార్టీ వ్యతిరేకం కాదని ఆలయం మూసివేస్తే ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ అనేక కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు ముందుగా ఆలయంలోని దర్గాను తొలగించిన తర్వాతే దేవత మూర్తుల విగ్రహాలను ముట్టుకోవాలన్నారు. దర్శనాల నేపథ్యంలో భక్తులకు ప్రజలకు స్పష్టమైన ప్రకటన ఇవ్వాల్సిన ఆవశ్యకత అధికారులకు లేదా అంటూ ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో రేగుల రాజకుమార్ మెరుగు లక్ష్మణ్ అన్నం నరసయ్య పిన్నింటి హనుమాన్లు నామాల శేఖర్ కొన్నాళ రఘుపతి నేరెళ్ల సాయి గుడిసె మనోజ్ లాల శేఖర్ సగ్గు రాహుల్ గుంటి కనకయ్య జవాజీ శేఖర్ డాక్టర్ వెంకన్న నేరెళ్ల కిరణ్ బుర్ర మనీష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# 150 కోట్లతో వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు పట్టణ అభివృద్ధి రాజన్న అభివృద్ధికి సహకరించండి

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వేములవాడ రాజన్న భక్తుల ప్రజల ఆలోచనకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు ఆలయ అభివృద్ధి పనులను బుధవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అకస్మాత్తుగా తనిఖీ చేసిన విప్ అధికారుల నుంచి పురోగతి వివరాలు తెలుసుకున్నారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆలయాభివృద్ధిపై ప్రత్యేక చొరవ తీసుకుని అవసరమైన నిధులను మంజూరు చేశారని చెప్పారు శృంగేరి జగద్గురు విధిశేఖర భారతి స్వామివారి సూచనల మేరకు ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఇటీవల స్వామివారు స్వయంగా వచ్చి ఆలయ పరిశీలన చేసి పలు సలహాలు ఇచ్చారని గుర్తుచేశారు ఆలయ నిర్మాణ పనుల కారణంగా భక్తులకు ఇబ్బంది కలగకుండా భీమేశ్వర ఆలయంలో ఆర్జిత సేవల కోసం తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు ఇచట ఆలయ అధికారులు పూజారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# బీసీ ల ధర్మ పోరాట దీక్ష

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చాలనే ప్రధాన డిమాండ్ తో నిజాంసాగర్ చౌరస్తా కానిస్టేబుల్ కిష్టయ్య ప్రాంగణం వద్ద 10 గంటలకు ప్రారంభమయ్యే బీసీల ధర్మ పోరాట దీక్ష చేపడుతున్నామని అన్నారు. రిజర్వేషన్లు ఎవరిచ్చే భిక్ష కాదు,ఇది మా హక్కు అని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలని కోరారు.ఎలాంటి పోరాటాలు చేయని అగ్రవర్ణాలకి రిజర్వేషన్లు కేటాయించి 9వ షెడ్యూల్లో చేర్చిన కేంద్రప్రభుత్వం ఇన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్న బీసీ సమాజం పై ఎందుకంత నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. త్వరలో ప్రారంభమయ్యే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టి ఆమోదించాలని లేని పక్షంలో పార్లమెంటు ముట్టడి చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాప శివరాములు,నీల నాగరాజు,కుంబాల లక్ష్మణ్ యాదవ్,పండ్ల రాజు,వినోద్ నాయక్,రవి,కృష్ణ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- ధాన్యం అమ్మిన రైతులకు ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయాలి- రైతు సంఘం జిల్లా నాయకులు మోహన్ పటేల్

- రైతు సంఘం నూతన మండల కమిటీ ఎన్నికలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సదాశివనగర్ మండల కేంద్రంలో మండల స్థాయి రైతుల సమావేశం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన దొడ్లే మోహన్ పటేల్ మాట్లాడుతూ, గత 30 రోజులకు పైగా ఐకెపి కేంద్రంలో వరి దాన్యము తెచ్చుకొని రైతులు కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యముకు వెంటనే డబ్బులు వారి వారి ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వానికి సూచించారు. రైతులు ఆరుగాలం కష్టపడి వేలాది రూపాయలు అప్పులు చేసి పంట పండిస్తే అధిక వర్షాలతో పంట దెబ్బతిని ఉన్న కాస్త వరి ధాన్యాన్ని మార్కెట్లోకి తెస్తే కొనే నాధుడే లేడని ఆవేదన వెలిబుచ్చారు. రైతులు ధాన్యాన్ని మార్కెట్లకు తెచ్చి కొనుగోలు కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఇప్పటికే రైతులు మార్కెట్లకు తెచ్చిన ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి సరైన వసతులు లేక పలుమార్లు తడిసి ఇబ్బందులు పడ్డారని, ధాన్యం నిలువ కోసం ఒక్కొక్క రైతు 10 నుంచి 15వేల రూపాయలు ఖర్చు మరియు ఆరబెట్టడానికి ఒక్క దగ్గర పోయడానికి కూడా కూలీలకు ఖర్చు చేయవలసి వస్తుందని ఇంత చేసిన వెనువెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితి లేదని అన్నారు. మార్కెట్ కు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం, అధికారులు తీవ్రమైన నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని అమ్మిన రైతులకు వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని లేనిచో పెద్ద ఎత్తున రైతుల చేత ఆందోళన చేపడుతామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ కృష్ణం రాజు గంగాధర్ స్వామి దశరథ్ రాములు శ్రావణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నార.. రైతు సంఘం నూతన మండల కమిటీ ఎన్నికలి మండల అధ్యక్షులుగా గడ్డం శ్రావణ్ రెడ్డి కార్యదర్శిగా పబ్బా దశరథం పటేల్ ఉపాధ్యక్షులుగా సంజీవ్ పటేల్, నరేష్ సహాయ కార్యదర్శులుగా రజనీ కాంత్, రాములు కోశాధికారిగా భాస్కర్ రెడ్డి మరియు 16 మంది సభ్యులతో మండల కమిటీ ఏర్పాటు చేయడమైనది.



# ఆన్?లైన్? గేమ్?కు బానిసగా మారి చోరీకి పాల్పడిన విద్యార్థి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఆన్?లైన్? గేమ్?కు బానిసై, ఇతర చోట్ల అప్పులు చేసి వాటిని తీర్చేందుకు చోరీలకు పాల్పడ్డాడు ఓ విద్యార్థి. చివరకు పోలీసులకు చిక్కి కటకటాలపాలయ్యాడు. కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన వృద్ధురాలు కొండ లలిత వివేకానంద కాలనిలో నివాసం ఉంటుంది. మంగళవారం మధ్యాహ్నం గుర్తు తెలియని ఓ యువకుడు వృద్ధురాలిని మంచినీళ్లు ఇవ్వాలని అడిగాడు. ఇంట్లోకి వెళ్లి నీళ్లు తెచ్చి ఇచ్చే సమయంలో ఆమె మెడలో ఉన్న గొలుసు లాక్కుని పారిపోయాడు.ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు రావడంతో విచారణ చేపట్టారు. అయితే కాలనీలో ఓ అనుమానిత వ్యక్తి తిరుగు తున్నట్లుగా స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సీసీ కెమెరాల ద్వారా అతన్ని పట్టుకున్నారు. అతడిని నాందేడ్ జిల్లా ముగావ్ గ్రామానికి చెందిన 21 ఏళ్ల దుయ్యవార్ రోహిత్ మారుతిగా పోలీసులు గుర్తించారు. అయితే ఆ యువకుడు నీట్ పరీక్ష రాసి వెటర్నరీ సీటు పొందాడని ఏఎస్పీ తెలిపారు. ఆన్?లైన్? గేమ్స్?కు అలవాటు పడి తండ్రి వద్ద రూ.20 వేలు, స్నేహితుని వద్ద రూ.40 వేల తీసుకున్నాడని, అప్పులు తీర్చే మార్గం లేక డిప్రెషన్?లోకి వెళ్లి చోరీలు చేయాలని నిర్ణయించుకున్నాడని పేర్కొన్నారు. నాందేడ్ నుంచి రైలులో వచ్చి వృద్ధురాలి మెడలో చైన్ దొంగిలించాడని తెలిపారు. యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలించినట్లు తెలిపారు.ఒంటరి మహిళలు, వృద్ధులు అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని ఏఎస్పీ సూచించారు. అలాగే యువత ఆన్?లైన్? గేమింగ్?కు దూరంగా ఉండాలని, వాటికి అలవాటు పడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు. కొద్దినెలల క్రితం ఆన్?లైన్?? గేమింగ్?కు అలవాటు పడి అప్పులపాలై సాఫ్ట్?వేర్? ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. సమావేశంలో పట్టణ సీఐ నరహరి, ఎస్సై బాల్?రెడ్డి పాల్గొన్నారు.




# సర్వికల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ కీలకం

## గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్‌లో అవగాహన సదస్సు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రాంగణంలో కరీంనగర్ ఆబ్స్ట్రిక్ అండ్ గైనకాలజిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం హెచ్‌పివి క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్‌పై అవగాహన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ఎన్. పద్మలత ప్రధాన అతిథిగా పాల్గొని విద్యార్థులకు సర్వికల్ క్యాన్సర్ నివారణపై అవగాహన కల్పించారు.డాక్టర్ పద్మలత మాట్లాడుతూ సర్వికల్ క్యాన్సర్‌తో పాటు ఇతర క్యాన్సర్లను నివారించడంలో హెచ్‌పివి వ్యాక్సిన్ ఎంతో మేలు చేస్తుంది తొమ్మిది నుండి 45 ఏళ్ల వయస్సు వరకు ఉన్న మహిళలు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి,డాక్టర్ స్వప్న, డాక్టర్ మాధురి, డాక్టర్ దీప్తి, డాక్టర్ సింధు, డాక్టర్ ఉషా, డాక్టర్ శోభారాణి వ్యాధి నిరోధక చర్యలపై విద్యార్థులకు వివరించారు పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ మాట్లాడుతూ ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే ఆరోగ్య జాగ్రత్తలపై చైతన్యం పెంచుతాయని పేర్కొన్నారు కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరికిషన్, శివ సాయి చరణ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# భక్తులకు దర్శనం ఇవ్వనున్న ఉత్తర శబరిమలగా రూపుదిద్దుకుంటున్న అయ్యప్ప సన్నిధానం

## లింగంపేటు గుట్టపై ఆధ్యాత్మిక శోభ!!!

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి:ది**

శబరిమల క్షేత్రం తరహాలోనే అత్యంత భక్తిశ్రద్ధలతో, అద్భుతంగా రూపుదిద్దుకుంటున్న లింగంపేట "ఉత్తర శబరిమల" అయ్యప్ప స్వామి ఆలయం త్వరలో భక్తులకు దర్శనం ఇవ్వడానికి సిద్ధమవుతోంది. శబరిమల కొండపై ఉన్న దివ్యమైన అయ్యప్ప సన్నిధానాన్ని తలపించేలా, లింగంపేట గ్రామ శివారులోని ఓగుట్టపై ఈ మహా యజ్ఞాన్ని రవిగౌడ్ స్వామి తలపెట్టారు.

**శబరిమల నమూనాలో నిర్మాణం:**

ప్రకృతితో మమేకమై...ఈ ఆలయ నిర్మాణంలో రవి గౌడ్ స్వామి ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి, అసలైన శబరిమల ఆలయాన్ని కళ్ల ముందుంచే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా, ఈ నిర్మాణం యొక్క ప్రత్యేకత ఏంటంటే, పర్యావరణానికి ఎక్కడా హాని కలిగించకుండా, ప్రకృతిని కాపాడుతూ జాగ్రత్త చర్యలు పాటిస్తూ దీనిని చేపడుతున్నారు. ఇది ఆలయ నిర్మాణంలో ఒక ఆదర్శంగా నిలుస్తోంది.

**అద్భుత 18 మెట్లు:**

ఒకే రాతిపై చెక్కడంలో శిల్పకళా వైభవంఆధ్యాత్మికంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన 18 పవిత్ర మెట్లను ఈ ఆల యం లో ఒకే రాతిపై చక్కడం జరిగింది. ఇది అత్యంత అపురూపమైన శిల్పకళా నైపుణ్యానికి, స్వామిపై ఉన్న అపారమైన భక్తికి నిదర్శనం. ఈ మెట్లను అధిరోహించడం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని ఇస్తుంది.

**దశాబ్దికాలంగా అన్నదానం:**

దాతృత్వానికి నిదర్శనం రవి గౌడ్ స్వామి కేవలం ఆలయ నిర్మాణానికే పరిమితం కాలేదు. గడిచిన ఒక దశాబ్ద కాలంగా మండల దీక్ష సమయాల్లో అయ్యప్ప స్వాములకు దాదాపు రెండు నెలల పాటు నిరాటంకంగా భక్తి బిక్ష (అన్న వితరణ) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.అనేక ఆలయాల నిర్మాణాలకు తన దాతృత్వాన్ని చాటు కున్న రవి గౌడ్ స్వామి, లింగంపేటలోని ఎల్లమ్మ ఆలయ నిర్మాణంలోనూ కీలక పాత్ర పోషించారు. ఆయన దార్శనికత, భక్తి, దాతృత్వం లింగంపేట ఉత్తర శబరిమలను ఒక ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాయి. త్వరలోనే ఈ దివ్య సన్నిధానం భక్తులకు దర్శనభాగ్యం కల్పించనుంది. లింగంపేట్ ఆధ్యాత్మిక పర్యాటకంగా ముందుకు సాగనుంది.



# ఇందిరమ్మ ఇళ్ల ముగ్గు కార్యక్రమంలో పాల్గొన్న

## ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్. కాంగ్రెస్ నాయకులు

**నీలగిరి వార్త ప్రతినిధి ఎల్లారెడ్డి:**

ఎల్లారెడ్డి పట్టణంలోని నాలుగో వార్డు, బాలాజీ నగర్ తాండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన ముగ్గు పోసే కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ క్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ హాజరయ్యారు. లబ్ధిదారులతో కలిసి ముగ్గు పోసే కార్యక్రమంలో సమీక్షించిన కమిషనర్ మహేష్ కుమార్ స్వయంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి, వారితో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రారంభానికి సూచికగా ఏర్పాటు చేసిన ముగ్గు పోసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగం గోపి కృష్ణ, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. నాగం గోపికృష్ణ మాట్లాడుతూ పేదవారి కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని. తేళ్లు పాములతో సహవాసం చేసిన పేదల కష్టాలను చూసిన ఎమ్మెల్యే దగ్గరుండి ఇందిరమ్మ ఇళ్ళను సమీక్షిస్తున్నాడని తెలియజేశాడు.



# మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల సేవలో యెల్ల పోశెట్టి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి బుధవారం రోజున ముందుగా గట్టమ్మ దర్శనం చేసుకుని జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి అనంతరం ములుగు జిల్లా తాడువాయి మండల ంలోని మేడారం సమ్మక్క సారలమ్మ దేవతలను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవార్లను దర్శిం చుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఇందులో బి.శ్రీనివాస్ ఎస్.శ్రీనివాస్ జి.శ్రీనివాస్,బి. రాజు శేఖర్ సతీశ్ తదితరులు 20 మంది సభ్యులు తదితరులు కుటుంబ సమేతంగా దర్శనం చేసుకున్నారు.

# 14న హెల్త్ టాక్.. వాకథాన్

## ప్రపంచ డయాబెటిస్ డే సందర్భంగా కార్యక్రమం

## లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ చైర్మన్, డాక్టర్ సంతోష్ కుమార్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రపంచ డయాబెటిస్ డే సందర్భంగా వేములవాడ పట్టణంలో ఈ నెల 14వ తేదీన శుక్రవారం హెల్త్ టాక్.వాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ చైర్మన్ డాక్టర్ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ, మెడికవర్ ఆసుపత్రి, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వేములవాడలో శుక్రవారం ఉదయం 7 గంటలకు ఎంఆర్ఓ కార్యాలయం ఆవరణలోని మున్సిపల్ పార్క్ నుంచి హెల్త్ టాక్.వాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నామని తెలిపారు ఈ కార్యక్రమం ఎమ్మార్వో ఆఫీస్ నుంచి పోలీస్ స్టేషన్ మీదుగా కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు, యువత కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ సంతోష్ కుమార్ కోరారు.

# కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే తరలించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కొనుగోలు కేంద్రాల్లో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యం వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని సెంటర్ ఇన్ చార్జీలను కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. కామారెడ్డి మండలం నర్సన్నపల్లి గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ చేయాలనీ, వెంట వెంటనే లారీలలో లోడ్ చేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా రైతుల నుంచి కొనుగోలు చేసిన అనంతరం ఎప్పటికప్పుడు లారీలలో లోడ్ చేయించి మిల్లులకు తరలించాలని, ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు. తేమశాతం చెక్ చేయాలనీ, ప్రతిరోజూ సంబంధిత అధికారులు, మండల అధికారులు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు టాబ్ ఎంట్రీ లు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను అందిస్తూ ఏ - గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు 2389 రూపాయలు, సాధారణ రకానికి 2369 రూపాయల చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడం తో పాటు సన్న రకానికి అదనంగా 500 రూపాయల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట సివిల్ సప్లై వెంకటేశ్వర్లు ఉన్నారు.



# రహదారి ఆక్రమణ.. చేతులతోనే మృతదేహం మోత

## దయనీయం 15 కుటుంబాల జీవనం!

ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి

జిరాయితి భూముల్లో ఇల్లు కట్టుకుని నివసిస్తున్న 15 కుటుంబాలకు రహదారి సౌకర్యం లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. మృతదేహాన్ని పాడే పై మోసేందుకు వీలు లేక రహదారి వరకు చేతులపై మృతదేహాన్ని మోసుకు వెళ్లిన దయానియా సంఘటన బుధవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచం గిపుట్టు మండల కేంద్రంలోని ఇంజనీరింగ్ కార్యాలయం పరిధిలో పట్టా భూముల్లో 15 కుటుంబాలు ఇల్లు కట్టుకొని నివసిస్తున్నాయి. గతంలో లారీలు ట్రాక్టర్లు ద్విచక్ర వాహనాలు వచ్చే లా రహదారి ఉండేదని. ఆ పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంతో పాటు పట్టా భూములను కొంత మంది ఆక్రమించుకొని ఇల్లు నిర్మించడంతో తమకు రహదారి సౌకర్యం లేకుండా పోయిందని వారు తెలిపారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు తెలిపిన స్పందించలేదని దీంతో తమ నివాస గృహాలకు వెళ్లేందుకు అనేక అగచాట్లు పడాల్సి వస్తుందన్నారు. తమ గృహాలకు చెందిన ఒక్క ఆమె మృతి చెందడంతో



పాడే పై మోసుకు వెళ్లే పరిస్థితి లేక పోవడంతో రహదారి వరకు చేతులపై మృతదేహాన్ని తీసుకువెళ్లి అనంతరం పాడిపై స్మశాన వాటికకు తరలించామంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో ఇట్టే అర్థమవుతుందని అధికారులు ఎప్పటికైనా స్పందించి అక్రమంగా నిర్మించిన ఇళ్లను తొలగించి రహదారి సౌకర్యం కల్పించాలని 15 కుటుంబాలకు చెందిన గిరిజనులు చేతులెత్తి అధికారులను కోరుతున్నారు.

# కలెక్టర్ గారు క్వారీ ప్రభావత గ్రామాల్లో ఒక్కసారి సందర్శించండి

## డెవలప్మెంట్ మినరల్ ఫండ్ ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి

వి మాడుగుల/ చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఒక్కసారి క్వారీ ప్రభావిత ప్రాంతాలను పర్యటించాలని గిరిజన మహిళలు బుధవారం కలుషిత నీరు పట్టుకొని నిరసన చేపట్టారు. అనకాపల్లి జిల్లా వి మాడుగుల మండలం అవురువాడ పంచాయతీ చిన్న గొర్రెగెడ్డ రెవి న్యూ పరిధిలో చిన్న గొర్రెగెడ్డ గ్రామంలో 28 కొండదొర చెందిన ఆదివాసి గిరిజనులు జీవనం సాగిస్తూ ఉన్నాము. మా గ్రామం చుట్టూ పాలరాతి గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. ఈ క్వారీల ప్రారంభించి నేటికీ 15 సంవత్సరాలు అవుతున్నాయి. డెవలప్మెంట్ మినరల్ ఫండ్ నిధులు గిరిజన ప్రాంతంలో ఎక్కడా ఖర్చు పెట్టలేదు. మా గ్రామంలో రెండు బోర్లు ఉన్నాయి. ఈ రెండు బోర్లు నుండి వచ్చి నీరు కలుషితం నీరే వస్తుంది. ఈ నీరు తాగడం వల్ల తరచూ అనారోగ్యం గురవుతున్నాము. దీని వల్ల మేము జీడిమామిడి తోట్లపై ఆధారపడి జీవిస్తున్నాము. అనారోగ్యం సమస్యల కోసం ప్రైవేటు వ్యాపారస్తులు వద్ద అధిక మొత్తంలో వడ్డీలు తెచ్చుకొని మా ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నాము. ఇప్పటికీ క్వారీ అనుమతుల కోసం పర్యావరణ అనుమతులు ఇవ్వాలి రెవిన్యూ గ్రామంలో పర్యావరణ అనుమతులు సభలు పెట్టకుండా. దూరం ఉన్న పంచాయతీలో గ్రామసభలు పెట్టడం వల్ల మా ఆదివాసులు కష్టాలు చెప్పడానికి వీలు కావడం లేదు. దీంతో అధికారులు వచ్చి కమ్యూనిటీ హాల్ కడతాం. మెడికల్ క్యాంపులు పెడతాం రోడ్డుపక్కల మొక్కలు



పెంచుతాం అని చెప్పి వెళ్ళిపోతున్నారు. కనీసం మా ప్రాంతంలో ఒక పది గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. ఒక్క క్వారీ కూడా మంచినీళ్ల కోసం ఆ క్వారీలు వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకొని పరిస్థితి ఇప్పటికైనా అధికారి యంత్రాంగం మా గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మంచినీరు సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ ని వేడుకోవడం జరుగుతుం దన్నారు. ఈ విషయంపై నర్సీపట్నం ఆర్డిఓకి వినతి పత్రం ఇచ్చామన్నారు. పరిష్కారం చేయకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కలుషితం నీరును వాటర్ బాటిల్లో నింపి అనకాపల్లి కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే గోవిందరావు,ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఇరట. నరసింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం కె భవాని గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధి పై అవగాహన సదస్సు

మంత్రాలయం, నవంబర్ 12 (నీలగిరి వార్త)

మంత్రాలయం:బహుజన సమైఖ్య సమితి ఆధ్వర్యంలో మంత్రాలయం మండలం స్థానిక వెలుగు కార్యాలయం నందు మంత్రాలయం నియోజకవర్గ సమస్యలు అభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమ్రేష్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన మంత్రాలయం నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని అన్నారు, ఈ ప్రాంతానికి ఎపి విభజన చట్టం హామీ ప్రకారం ప్రత్యేక ప్యాకేజీ కేటాయించి ఆర్డీఎస్, గుండ్రేవుల, బసుల దొడ్డి, పులికనుమ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలన్నారు, మంత్రాలయంలో గురు రాఘవేంద్ర స్వామి భక్తుల నిమిత్తం, కర్నూలు జిల్లాలో ఉండే పారిశ్రామికవేత్తలు, ప్రజలు అవసరాల నిమిత్తం విమానాశ్రయం, కోసిగి లో జూనియర్ కళాశాలలు, ఇండోర్ స్టేడియం, కౌతాలం మండలంలో కేజీబీవీ పాఠశాలలు పెద్ద కడుబురు మండలంలో ఫ్లోరైడ్ సమస్య,అదేవిధంగా అన్ని మండలాల్లో నెలకొన్న ఇన్నర్ రోడ్లు, కరెంటు తీగలు,రైతు సమస్యల పట్ల ప్రభుత్వాలు చొరవ తీసుకొని మంత్రాలయం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని వారు అన్నారు.మన తాలూకా అభివృద్ధికై నియోజకవర్గంలో ఉండబడే మనమందరం భాగస్వామ్యమై ప్రజా మేలుకొలుపులు ద్వారా ప్రభుత్వాలు దృష్టికి తీసుకొని వెళ్లి సాధించుకుందామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం రాజశేఖర్ అన్ని గ్రామాల సిసిలు మరియు విలేజ్ బుక్ కీపర్స్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు టీడీపీ నూతన కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం

మంత్రాలయం, నవంబర్ 12 (నీలగిరి వార్త )



మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలో నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి కార్యాలయం వేదికగా ఉదయం పది గంటలకు నాలుగు మండలాలు మరియు గ్రామాల కమిటీ అధ్యక్షులు,క్లస్టర్లు, యూ నిట్లు, బూత్ ఇన్చార్జీలు మరియు అనుబంధ అధ్యక్షుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరుగనుంది.కావున నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అందరూ కలిసి ఈ ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రాలయం టిడిపి ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి తెలియజేశారు.

# పీపీపీ విధానంపై ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి, ప్రదిప్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ ర్యాలీ...

మంత్రాలయం, నవంబర్ 12 (నీలగిరి వార్త)

మంత్రాలయం మండల కేంద్రంలోని వైసీపీ ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి మరియు వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ ర్యాలీలో భాగంగా వైఎస్ఆర్సిపి నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి భారీ సంఖ్యలో అబోడే హెూటల్ నుండి రాఘవేంద్ర సర్కిల్ కు చేరుకొని బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలనాగి రెడ్డి, ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వైద్యరంగాన్ని ప్రపంచం గుర్తించే స్థాయికి తీసుకెళ్లిన మహానాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని,నీరు పేదల ప్రజల కోసం, నిరుపేద విద్యార్థుల కోసం చరిత్రలో నిలిచిపోయే విధంగా 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను స్థాపించారు. ప్రజా ఆరోగ్యాన్ని, వైద్య విద్యను సామాన్య ప్రజలకు అందించే దిశగా చేపట్టిన ఆ సాహసోపేత ప్రణాళిక ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది.అయితే ఇప్పుడు కూటమి నేతలు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఈ ప్రజాహిత యజ్ఞాన్ని ధ్వంసం చేయాలనే అత్యంత దురుద్దేశంతో ముందుకు సాగుతున్నారు. పీపీపీ విధానం పేరిట ప్రజల మెడికల్ కళాశాలలను ధనవంతుల చేతుల్లోకి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారనే వాస్తవం వెలుగులోకి రావడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఆగ్రహం ఉవ్వెత్తున ఎగసిపడు తోందనీ కనుక పీపీపీ విధానాన్ని రద్దు పరచెంత వరకు పోరాడుతామని వారు




అన్నారు.అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ కు చేరుకొని ఎమ్మార్వో కు మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాలుగు మండలాల అధ్య క్షులు, మండల కన్వీనర్లు,ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుకు గురైన రైతు

చోడవరం నీలగిరి వార్తా ప్రతినిధి

చోడవరం మండలం గౌరీపట్నం చెందిన రైతు పాము కాటుకు గురయ్యారు, మంగ రామారావు (40) అనే రైతు మంగళవారం రాత్రి పంట పొలంలోకి నీరు కట్టడానికి వెళ్ళగా పాము కాటు వేసినది అక్కడ దగ్గర్లో ఉన్న స్థానికులు వెంటనే చోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పినది, ప్రస్తుతం రైతు కోరుకుంటున్నాడు. వ్యవసాయ పొలాల్లో పాములు అధికంగా తిరుగుతున్నాయని దీనివల్ల అనేక చోట్ల పాముకాటుకు గురవుతున్నారని ఈ ప్రాంత రైతుల తెలిపారు.



# అయ్యో ఇంత నిర్లక్ష్యమా!

## అధికారుల వనభోజనం.. ప్రజలకు ఇబ్బంది కరం!!?

## స్తంభించిన సేవలు ఇబ్బందులు పడిన లబ్ధిదారులు!!??

## ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం ప్రజలకు శాపం

చీడికాడ. నీలగిరి వార్త ప్రతినిధి




ప్రభుత్వ సేవలు ప్రజలకు సత్వరంగా అందాలనే లక్ష్యంతో గత వైసిపి ప్రభుత్వం సచివా లయాలను ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించారు. సిబ్బంది పనివేళలలో లబ్ధిదారులకు ప్రజలకు అందు బాటులో ఉండి ప్రభుత్వ సేవలు అందించాల్సి ఉండగా వన సమారాధన పేరుతో పని దినాల్లో మూకుమ్మడిగా వన సమారాధనకు వెళ్లిపోవడంతో సచివాలయ పరి ధిలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని 23 పంచాయతీలకు గాను 13 సచివాలయాలు సేవలు అందిస్తున్నాయి. ఇటీవల ప్రభుత్వం ఉద్యోగులకు వన సమా రాధన కార్యక్రమానికి వెలుసుబాటు కల్పించడంతో సిబ్బంది ఆదివారం పూట వన సమారాధన ఏర్పాటు చేసుకోవడం మాని పని దినమైన బుధవారం వన సమారాధనకు తరలి వెళ్ళిపోయారు. ఈ విషయం తెలియని అనేకమంది ప్రజలు సచివాలయాలకు వివిధ పనులపై వచ్చి సిబ్బంది లేకపోవడంతో తిరిగి వెళ్లిన సంఘటనలు దర్శనమిచ్చాయి. అనకాపల్లి జిల్లాలోని కొన్ని మండలాలు ఆదివారం పూట వన సమారాధన ఏర్పాటు చేసుకోగా, విమాడుగుల చీడికాడ మండల ంలోని మండల ప్రజా పరిషత్ అధికారులు బుధవారం వన సమారాధనకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సిబ్బంది వన సమా రాధనకు తరలి వెళ్ళిపోయారు. ఈ విషయం తెలియని అనేకమంది లబ్ధిదా రులు ప్రభుత్వ సేవలు అందక అనేక అకచాట్లు పడ్డారు. ప్రతి సచివాలయంలో ఒక్క విఆర్వో తప్ప మిగిలిన సిబ్బంది ఎంత మూకుమ్మడిగా ప్రకృతి ఒడిలో వన సమారాధన ఏర్పాటు చేసుకొని ఆనందంగా గడిపేందుకు తరలి వెళ్లారు. అయితే ఈ విషయమై జిల్లా పంచాయతీ అధికారి నీ ఫోనులో సంప్రదించగా ప్రభుత్వం వెలుసుబాటు కల్పించిందని అం దుకే వన సమారాధన ఏర్పాటు చేసుకు న్నారని తెలిపారు. అయితే అధికారులు సెలవు దినంలో వన సమారాధన ఏర్పాటు చేసుకుంటే ప్రజలకు ఇబ్బంది ఉండదని, పని దినాల్లో సడన్ గా సచివాలయాలకు తలుపులు వేసేస్తే తెలియక వచ్చిన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలు ఇబ్బంది పడకూడదని ఏర్పాటు చేసిన సచివాలయాల ద్వారా ఇటువంటి ఇబ్బం దులు కల్పిస్తే ప్రజల పరిస్థితి ఏంటని, ఇప్పటికైనా అధికారులు ఆలోచించి సెలవు దినాల్లో ఇటువంటి వన సమారాధనలు ఏర్పాటు చేసుకోవాలని పలువురు ప్రజలు అభిప్రాయాలు వ్యక్తపరిచారు.

# పేదల సొంతింటి కల సాకారం వైపు కూటమి ప్రభుత్వం పటిష్ఠంగా ముందుకు సాగుతోంది

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు ప్రతి పేదవాడికి గూడు అందించాలన్న ఎన్టీఆర్ ఆశయ సాధనలో సీఎం చంద్రబాబు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కొవ్వూరు పట్టణం శ్రీరామ కాలనీలో గృహప్రవేశ కార్యక్రమాలను శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి హాజరయ్యారు.పేదల సొంతింటి కల సాకారం అయ్యేలా చర్యలు వేగవంతం చేస్తున్నామని శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. కొవ్వూరు పట్టణం 1వ వార్డు శ్రీరామకాలనీలో గృహ లబ్ధిదారులు యాదగిరి నూకరత్నం ఇంటి గృహప్రవేశం కార్యక్రమంలో ఆయన పాల్గొని తాళాలు అందజేశారు. అనంతరం గృహలబ్ధిదారులకు ఇళ్ల పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, "రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు పేదల గృహప్రవేశాలు జరగడం చారిత్రాత్మక ఘట్టం. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) పథకం కింద మన ఇల్లు%-%మన గౌరవం కార్యక్రమం ద్వారా ప్రతి అర్హత కలిగిన పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఎన్టీఆర్ వారసత్వాన్ని కొనసాగిస్తూ, ప్రతి పేద వాడికి 'కూడుగుడ్డ' అందించాలనే ఆశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పథకాలను రూపకల్పన చేశారు" అన్నారు.కొవ్వూరు పట్టణ అర్బన్ పరిధిలో 2,826 ఇళ్ల నిర్మాణానికి రూ.40.21 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన వెంటనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించి, కేవలం 16 నెలల్లో 3 లక్షల ఇళ్లు పూర్తిచేసి పేదలకు తాళాలు అందజేయడం చారిత్రాత్మక విజయమని చెప్పారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇళ్ల నిర్మాణం ఆగకుండా ప్రభుత్వం సంకల్పంతో ముందుకు సాగుతోందని వివరించారు. ఈ కార్యక్రమం లో, మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ సూరపనేని చిన్ని, సత్యనారాయణ, బిజెపి నాయకులు పి మురళీకృష్ణ ముత్యాలరావు గృహ నిర్మాణ శాఖ డీఈఈ కె.ఎస్. చక్రవర్తి, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.




# పిచ్చికుక్క దాడి 20 మందికి గాయాలు

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

పిచ్చికుక్క దాడిలో 20 మందికి గాయాలయ్యాయి. అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలంలోని వడ్డాది లో బుధవారం పిచ్చికుక్క రెచ్చిపోయింది. గ్రామానికి చెందిన యం నాగదేవ్, ఈ సత్యవతి, ఏ భాస్కరరావు, టి ధనుశ్రీ, పి వెంకటరమణ, జి రామకృష్ణ, జే మహాలక్ష్మి, వై నారాయణ, బి ధర్మేశ్వరి, వై సాహి జాన్వావి, ఏ సునీల్ కుమార్, ఎం ముఖేశ్వరి, తో పాటు మరో ఏడుగురికి కరచి గాయపరిచింది. దీంతో బాధితులు హుటాహుటిన చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు చేయించుకున్నారు. వీరితోపాటు మేకలు పశువులను సైతం ఖర్చు గాయపరిచింది. ఈ ప్రాంతంలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా సంసరించడమే కాకుండా వాటిలో పిచ్చికుక్కలు సైతం ఉండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వీధి కుక్కలను నిర్మూలించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.



## అడవి,భూమి నీరు కాపాడడమే నిజమైన నివాళి

**దంబ్రిగుడ:-నీలగిరి వార్త ప్రతినిధి**

నీరు,అడవి,భూమి కాపాడటమేబిర్సా ముండాకు ఇచ్చే నిజమైన నివాళి అని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ చెప్పారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బిర్సా ముండా150వ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19 వ శతాబ్దంలో జార?ండ్ రాష్ట్రంలో బ్రిటిష్. స్వదేశీ భూస్వాములచే ఉన్నఅడవి ప్రజల కోసం పోరాడారన్నారు. గిరిజనుల సంస్కృ తిని, సంప్రదాయలు,హక్కుల,చట్టాలు కాపాడిన వీరుడు బిర్సా ముండా అని చెప్పారు.జల్ ,జంగిల్ , జమిన్ (నీరు,భూమి,అడవి) ఆదివాసుల హక్కు తమ ప్రాంతంలో స్వయం పాలన కావాలని గొప్ప త్యాగం చేసిన వీరుడన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలుకార్పొరేట్ కంపెనిలకు కొన్ని వేల ఎకరాల అది వాసుల భూములు కట్టబెట్టేందుకుపూను కున్నా యన్నారు. బిర్సాముండా దినోత్సవం పేరుతో ఓటు బ్యాంక్ రాజకీయం కోసంగిరిజనులకు అస్తిత్వాన్ని దెబ్బతియడం సరి కాదని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కే అప్పలనాయుడు,సిబ్బంది,గిరిజన సంఘం నాయకులుపి డొంబు,పి మోహన్ దాస్ ,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



## వైసీపీ ర్యాలీతో హెూరెత్తిన మాడుగుల

**వి మాడుగుల/చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

మాడుగుల మండల ప్రధాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రం లో ఉన్న 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అన్యాయంగా ప్రవేటికరణ చేస్తూ పేదప్రజలకు నష్టం చేస్తుండడంతో దానిపై ప్రజలుతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మమేకమై నియోజకవర్గ స్థాయిలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ కార్యక్రమంనకు ముఖ్య అతిధులు గా రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సలహా సంఘం సభ్యులు బూడి ముత్యాల నాయుడు,రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లే అనురాధ విచ్చేసి స్థానిక దేవి ఆలయం నుండి నిరసనలు తెలియజేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని తహసీల్దార్ కి వినతిపత్రం అందజేస్తూ ఈ ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణం చేస్తున్నది దానిని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు అని ప్రజలతో మేము,మా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దత్తుగా వచ్చి ప్రజలుకు మేలు జరగాలనిప్రభుత్వ విధానాలను వ్యతిరేకం చేస్తున్నాము అని వివరిస్తూ మీ ద్వారా ప్రభుత్వం నకు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు,మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల రాష్ట్ర,జిల్లా,మండల వివిధ హెూదాలు కలిగిన పార్టీ నాయకులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, విద్యార్థులు, యువకులు, పత్రికా విలేఖరులు,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి శాశ్వత ఇల్లు నిర్మించడంమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ టి .సుబ్బారావు.

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి శాశ్వత గృహాలు కల్పించడమే కృతమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ తీ సుబ్బారావు చెప్పారు. ఇక్కడి మండలంలోని కో ్రాయి పంచాయతీ పరిధిలోనున్న పెదపాడు గ్రామంలో అట్టహాసంగా గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రతి ఒక్క పి వి టి జి గిరిజన గ్రామాల్లో ప్రతి ఒక్క లబ్ధిదారుడికి పీఎం జన్మన్ గృహాలు మంజూరు చేయడంతో పాటు ఆ గ్రామంలో కనీసం మౌలిక సౌకర్యాలైన రోడ్లు తాగునీరు వంటి అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపడుతుందని ఆయన చెప్పారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా గడిచిన 17 మాషాల్లో అమలు పరుస్తూనే ఉందని ఆయన గుర్తు చేశారు. కుటుంబ ప్రభుత్వం ప్రతి ఒక్క నిరుపేద కళలను నెరవేరుస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికా రి, జిల్లా వ్యవసాయ అధికారి నందు, ఎంపీడీవో ప్రేమ్సాగర్, అరకు పార్లమెంట్ టిఎన్టియు ప్రధాన కార్యదర్శి ఏం స్వామి, పిఎసిఎస్ బ్యాంక్ అధ్యక్షులు సుబ్బారావు, మాజీ ఎంపీపీ ద న్నేరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కె భాస్కరరావు, టిడిపి మండల అధ్యక్షుడు ఆనందరావు, ఆ పంచాయతీ అధ్యక్షుడు బొంజి బాబు జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ రావు, మండల పార్టీ నాయకులు ధనేశ్వరరావు, హౌసింగ్ ఏఈ కృష్ణమూర్తి వర్క్ ఇన్స్పెక్టర్ ఈశ్వరి పాల్గొన్నారు.



## ఘనంగా జనార్దన రావు పుట్టినరోజు వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



తాళ్లపూడి మండల రైస్మిల్లర్లు సంఘ అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘ గౌరవ అధ్యక్షులు సింహాద్రి జనార్ధన రావు పుట్టిన రోజు వేడుకలను శ్రీ ధర్మ శాస్త్రా అయ్యప్ప పీఠం వద్ద రైస్మిల్లర్లు, ఆర్యవైశ్యులు, నిర్వహించారు. కేకు కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పీఠం లో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. దైవ కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందుండే జనార్ధన్ కి మరింత ఆయురారోగ్యాలు కల్పించాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

# హిందీ భాష పై టాలెంట్ టెస్ట్

**డుంబ్రిగుడ:-నీలగిరి వార్త ప్రతినిధి**

హిందీ భాషా పట్ల అభిరుచి పెంచేందుకు హిందీ సేవ సదన్ ఆధ్వర్యంలో వచ్చే నెల డిసెంబర్ నుంచి జనవరి వరకు పాఠశాల స్థాయి నుంచి చిల్ల స్థాయి టాలెంట్ టెస్టులను నిర్వహించనున్నట్లు హిందీ సేవా సాధన్ వ్యవస్థాపకులు ఎస్ గైబు వల్లి ,హిందీ ప్రచార ఐటిడిఏ ప్రచార కన్వీనర్ ఎస్ సూరిబాబులు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. మంగళవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 8న పాఠశాల స్థాయి ప్రతిపక్ష, నిర్వహించడం తోపాటు జనవరి 4న జిల్లాస్థాయి పరీక్ష నిర్వహించనున్నమన్నారు. జనవరి 10 నుండి 20 మధ్య మెడల్స్ బహూకరణ చేయడం జరుగుతుందని, దీంతోపాటు ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు సత్కార సన్మాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లోని పాఠశాలల్లో కళాశాలల్లో నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ హిందీ సిలబస్ సీబీఎస్ఈ సిలబస్ ఆధారంగా వేరువేరుగా 6 నుండి ఇంటర్ వరకు విద్యార్థులకు రాష్ట్రస్థాయి హిందీ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాల్గొన్న విద్యార్థులందరికీ పాఠశాల స్థాయి జిల్లా స్థాయి నుంచి ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన వారికి మెరిట్ విద్యార్థులకు మెడల్స్ అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంస పత్రాలు



అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి హిందీ ఉపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులతో పాటు పాఠశాల సిబ్బంది యాజమాన్యం చొరవ తీసుకొని విద్యార్థులకు ప్రోత్సహించి హిందీ ప్రతిభ పరీక్షలో పాల్గొనే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ ప్రతిభ పరీక్షకు ఆసక్తి కలిగి పాల్గొన్న విద్యార్థులు ఫోన్ నెంబర్ 8919917096 ను సంప్రదించాలని వారు కోరారు..

## గోదావరి హారతి కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు ఆర్డీవో రాణి సుస్మిత

**తిరుమల తిరుపతి దేవ స్థానం**
**తిరుపతి, దాససా హిత్య ప్రాజె క్ట్ వారి**
**సౌజ న్యంతో గోదావరి హారతి ఏర్పాట్లు**
**నవంబర్ 14వ వ తేదీ శుక్ర వారం**
**గోదావరి హారతి**

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : గోష్పాద క్షేత్రంలో పవిత్ర మైన గోదావరి మాతకు హారతి నిర్వ హిం చేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయడ ంజరిగి ందని కొవ్వూరు ఆర్డీఓ, రాణి సుస్మిత అన్నారు. కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో గోదావరి హారతి పై బుధవారం కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత డీఎస్పీ దేవకుమార్ ,దాస సాహిత్య ప్రాజెక్ట్ టీటీడీ దేవస్థానం విశేష అధికారి, ఆనంద తీర్థచార్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లా డుతూ గోష్పాద క్షేత్రంలో గోదా వరి హారతి వైభవోపేతంగా నిర్వహించేందుకు అధికారుల ను ఆదేశాలు ఇచ్చామన్నారు.అక్టోబర్ 27వ తేదీ కార్తీక సో మవారం గోదావరి హారతి మొంథా తుఫాన్ వల్ల వాయి దా పడిన తరుణం లో నవం బర్ 14వ తేదీ శుక్రవారం గోదా వరి హారతి నిర్వహించు కునే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. గోదావరి హారతికి వచ్చే భక్తులకు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసే విధంగా అధికారులను ఆదే శించామని తెలిపారు. భక్తు లకు త్రాగునీటి సదు పాయం లైటింగ్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధు లు, ఉన్నతా ధికారులు హాజర వుతున్నందున ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పగడ్బందీగా బందో బస్తు ఏర్పాటు చేయా లని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రసాదాలు విత రణ కేంద్రంల వద్ద తొక్కిస లా ట జరుగకుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలని సూచించా రు. బార్కెటింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధి కారులను ఆదేశించారు. మెడికల్ క్యాంప్ లో మెడికల్ ఆఫీ సర్ ఏర్పాటు చేయాలని, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వారి ని ఆదే శించారు. పంట్లులను ఏర్పాటు చేయాలని



ఇరిగేషన్ అధికారులు ఆదేశిం చారు. గజేతగాళ్లను ఏర్పాటు చేసి, 15 బోట్లు ఏర్పాటుచేసి, వారి కి టీ షర్ట్ లు ఏర్పాటు చేయా లని మత్స్యశాఖ అధికారులు ఆదే శించారు. గోదావరి హార తి కార్యక్రమా నికి ప్రజాప్రతిని ధులు ఉన్నతా ధికారులు హాజ రయ్యి గోదావరిహారతి కార్య క్రమం లో అధికారులందరూ సహకరించి విజ యవంతం చేయాలని తెలిపారు.దాస సాహిత్య ప్రాజెక్ట్ టీటీడీ దేవ స్థానం విశేష అధికారి, ఆనంద తీర్థ చార్య మాట్లాడుతూ నవంబర్ 14వ వ తేదీ శుక్రవారం గోదావరి హారతి కార్యక్రమం నిర్వహించేం దుకు అధికారులందరూ సహకరిస్తు న్నారని తెలిపారు. తిరుమల తిరుపతి నుండి ఉత్సవ మూర్తులను తీసుకొని వచ్చి గత 15 సంవత్స రాలుగా గోదావరి హారతి నిర్వహి స్తున్నామని తెలిపారు. సాయంత్రం 4.30 గంటల నుండి 7:30 వరకు నిర్వహిస్తామని తెలిపారు. సంకీర్తన సాంస్కృతిక కార్యక్రమాలు, వెంకటేశ్వర స్వామికి పూజలు హారతి, ఏడు గంటలకు గోదావరి హారతి నిర్వహిస్తామని తెలిపారు. గోదావరి హారతులు నాగ హారతి, నక్షత్ర హారతి, కుంభ హారతులు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ పై వైసిపి ప్రజా ఉద్యమ ర్యాలీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : మెడికల్ కాలేజీల ప్రైవేటి కరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కొవ్వూరు పట్టణంలో వైసిపి కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై నియోజవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రజా ఉద్యమం ర్యాలీ బుధవారం నిర్వహించారు. కొవ్వూరు బస్టాండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి ర్యాలీని ప్రారంభించిన ఇన్చార్జ్ తలారి వెంకట్రావు బస్టాండ్ నుండి విజయ విహార సెంటర్ మీదగా ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి వెళ్లి ఆర్డీవో కార్యాలయ కె ఆర్ సి తాసిల్దార్ అచ్యుత కుమారికి వినతి పత్రం అందించారు ఇంచార్జ్ తలారి వెంకట్రావు మాట్లాడుతూ పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని వైద్య విద్యను అందు బాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి 17 డు ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని అందులో 7 కళాశాలలో ప్రారంభించారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ ద్వారా వాటిని సీఎం చంద్రబాబు పేదలకు దూరం చేస్తున్నారని కూటమి ప్రభుత్వం కాలేజీల ప్రైవేట్ కరణ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు వైసిపి ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగితాయని అన్నారు దీనిపై ప్రజా ఉద్యమం చేపట్టామని ప్రతి గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేస్తామని గవర్నర్ కు వినతి పత్రం అందజేస్తామని అన్నారు. ఈ



కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు గిరిజాల బాబు మాజీ ఎమ్మెల్సీ కోడూరు రామకృష్ణ జిల్లా మాజీ ప్రచార కమిటీ అధ్యక్షులు తోట సర్పంచులు తిగిరిపల్లి వెంకటరావు,వల్లభశెట్టి చిన్ని,తానేటి సూర్యకాంతం,ఎంపీపీలు జొన్నకూటి పోసిరాజు, మట్టా వీరస్వామి,కొవ్వూరు టౌన్ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం,కొవ్వూరు మండలం అధ్యక్షులు వెంపాటి సురేష్, తాళ్లపూడి మండలం అధ్యక్షులు కొలిశెట్టి నాగేశ్వరరావు,గంధ్రోతు సురేంద్ర,జుట్టా ఏడుకొండలు,ఉప్పులూరి సూరిబాబు, గూడ విజయరామరాజు దేవగుప్త లక్ష్మణ రావు సుంకర సత్యనారాయణ, అమానుల్లా బేక్,ఏలూరి విజయలక్ష్మి,పిట్ట శ్రీనివాస్, దుర్గా మల్లేశ్వరావు, బట్టు సుబ్బా రావు, కవల నాగేశ్వరావు,ఇంటి వీర్రాజు,నామా ప్రకాశం , యండపల్లె వీర వెంకట సత్యనారాయణ,భారీ గా నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

## స్థానిక సంస్థ ఎన్నికల విజయమే లక్ష్యం ఎమ్మెల్యే ముప్పిడి

**తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీలు ప్రమాణ స్వీకారం**

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు పట్టణంలో లీటరరి క్లబ్ నందు బుధవారం తెలుగుదేశం పార్టీ మండల గ్రామస్థాయి అధ్యక్షులు క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్చార్జులు పలు పదవుల నాయకులను ఎన్నుకునీ వారి ప్రమాణ స్వీకార కార్యక్రమాని నిర్వహించారు. , ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు . పెండ్యాల అచ్యుత రామయ్య( అచ్చిబాబు) శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ముందుగా నందమూ రితారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి సభను ప్రారంభించారు. శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు నూతన కమిటీ ఇన్చార్జిలతో ప్రమాణ స్వీకారం చేయించారు శాసనసభ్యులు మాట్లాడుతూ పదవులను పొందిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సక్రమంగా నిర్వర్తించాలని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రతి ఒక్కరు తమ కార్యాచరణను మార్చుకోవాలని అన్నారు, అలాగే గ్రామంలో మండలంలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు ప్రజలకు ప్రతి ఒక్కరికి వారి సమస్యలను పరిష్కరించే విధంగా మీరు పని చేయాలని కోరారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజా సేవలో ప్రతి ఒక్క నాయకులు తప్పనిసరిగా హాజరై పని చేయాలని ఆయన అన్నారు,. . పెంద్యాల అచ్యుత రామయ్య( అచ్చి బాబు) మాట్లాడుతూ ఎన్నికైన నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యలు పార్టీ దృష్టికి తీసుకురావాలని కార్యకర్తలకు



అందుబాటులో ఉండాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు గొర్రెల శ్రీధర్ దిసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు సురపనేని చిన్ని సూర్యదేవర రంజిత్ కుమార్ ఎంపీపీ కాకర్ల నారాయుడు నూతన కమిటీ సభ్యులు కొవ్వూరు పట్టణ పార్టీ అధ్యక్షులు ఏ రామకృష్ణ కొవ్వూరు మండల అధ్యక్షులు బి నారాయణ కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు జొన్న బాలకృష్ణ కెవికె రంగారావు మురమళ్ళ సత్యనారాయణ మూర్తి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అయ్యప్ప భక్తులు అద్వర్యం లో పేట తుళ్ళి కార్యక్రమం.

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



తాళ్లపూడి మండల కేంద్ర మైన తాళ్లపూడి లో అయ్యప్ప భక్తుల కొరకు నందిని బేకరి చిన్నా స్వామి అద్వర్యం లో శ్రీ ధర్మ శాస్త్రా పేరుతో అయ్యప్ప పీఠాన్ని ఏర్పాటు చేసి నిత్యం వుదయం, సాయంత్రం పూజా కార్యక్రమాలు చేస్తున్నారు. పూజలు, హెూమాలు, అబిషేకాలు నిర్వహించటం తో పాటు ఈ సంవత్సరం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. పేట తుళ్ళి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం అయ్యప్ప భక్తులకు పరిచయమే. ఆయ్యప్ప భక్తులు తమ శబరిమాల యాత్రలో ఓవర్ స్వామి ని దర్శించుకుంటారు. ఈ సందర్భం లో ముఖ్యన్గా మొదటీ సారి యాత్రకు వెళ్లేవారు తప్పని సరిగా ఇక్కడ పేట తుళ్ళి ఆది వెళ్ళాలి. విచిత్ర వేషాలు, డాన్సులు తో పూరేగుతూ వెళతారు. అదే విధంగా తాళ్లపూడి లో అయ్యప్ప భక్తులు అంతా కలిసి పేట తుళ్ళి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామం అంతా ఉరేగిస్తూ కార్య క్రమాన్ని కొత్తగా నిర్వహించటం తో గ్రామస్థు లు ఎంతో ఉత్సాహం తో వీక్షించారు.

# ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి సమంత

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యాపార రంగంలో కూడా తనదైన ముద్ర వేస్తోంది. కొంతకాలం ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత కారణాలతో సినిమాలకు దూరంగా ఉన్న ఆమె, ఇప్పుడు మళ్లీ పూర్తి స్థాయిలో ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి వచ్చింది. వరుసగా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ, నిర్మాతగా కూడా కొత్త ప్రయోగాలు చేస్తోంది. తాజాగా సమంత తన సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' కింద 'మా ఇంటి బంగారం' అనే సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా పూజా కార్యక్రమం ఇటీవలే ఘనంగా జరిగింది. ఇందులో సమంతతో పాటు దిగంత్, గుల్షన్ దేవయ్య ప్రధాన పాత్రల్లో నటించగా, సీనియర్ నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాను రాజ్ నిడుమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి సమంత నిర్మిస్తున్నారు. ఇక సినిమాలతో పాటు సమంత వ్యాపార రంగంలో కూడా వేగంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే ఆమె క్లాతింగ్ బ్రాండ్‌ను విజయవంతంగా నడుపుతోంది. ఆ తర్వాత పెర్ఫ్యూమ్ బిజినెస్‌లో అడుగు పెట్టిన సామ్, ఇప్పుడు మరోసారి కొత్త వెంచర్‌ను ప్రారంభించింది. తాజాగా సమంత మరో కొత్త క్లాతింగ్ బ్రాండ్‌ను లాంచ్ చేసింది. ఈ సందర్భంగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ప్రమో వీడియోను షేర్ చేసింది. వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖులు సమంతకు శుభాకాంక్షలు తెలుపుతూ .. 'సామ్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా సక్సెస్ అవ్వాలి,ఎప్పుడూ యూనిక్‌గా ఉంటుంది' అంటూ కామెంట్లు చేస్తున్నారు. కొత్త వ్యాపార ప్రయాణం మొదలెట్టిన సమంత ఇప్పుడు నిజంగానే ఒక హ్యాపీ మోడ్‌లో ఉన్నట్టుంది!



## నాని ప్యారడైజ్ కోసం భారీ సెట్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని దసరా డైరెక్టర్‌తో ది ప్యారడైజ్ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీలో మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే లాంచ్ చేసిన నాని లుక్‌తోపాటు మోహన్ బాబు పోస్టర్ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి కీ రోల్ పోషిస్తోంది. సోనాలి కులకర్ణి ఈ చిత్రంలో నాని తల్లిగా కనిపించనుంది. కాగా ది ప్యారడైజ్ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. ఇప్పుడొక ఆసక్తికర వార్త నాని అభిమానుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఇంతకీ విషయమేంటంటే ది ప్యారడైజ్ కోసం హైదరాబాద్‌లో ఏకంగా రూ.7.5 కోట్లతో హౌస్ సెట్ వేస్తున్నారట. ఫలక్‌నుమా ప్యాలెస్‌ను గుర్తుకుతెచ్చేలా ఉండబోతున్న ఈ ఇంటిని అల్యూమినియం ఫ్యాక్టరీలో నిర్మిస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ వార్తతో నాని టీం ఈ సారి ఏదో పెద్ద ప్లానే వేసిందని తెగ చర్చించుకుంటున్నారు. ఇక డిసెంబర్ చివరికల్లా లేదా జనవరి మొదట్లో ఈ మూవీ నుంచి మరో గ్లింప్స్ లాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తుందట. మరి దీనిపై రాబోయే రోజుల్లో మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఈ మూవీలో కిల్ ఫేం రాఘవ్ జుయల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓ వైపు బ్లాక్ బస్టర్ దసరా కాంబో రిపీట్ అవడం, మరోవైపు జెర్సీ, గ్యాంగ్ లీడర్ తర్వాత నాని-అనిరుధ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ది ప్యారడైజ్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.




# బెడ్ సీన్స్ చేసేప్పుడు నలిగిపోక తప్పదు

## మళయాల బ్యూటీ దివ్య స్వీయానుభవం

ఇప్పటి సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో రొమాన్స్‌కి బదులుగా లిప్‌లాక్‌లు, బెడ్‌సీన్స్ ఎక్కువవుతున్నాయి. ప్రేక్షకులు ఏమి కోరుకుంటే అదే చూపిస్తున్నామని మేకర్స్ అంటున్నారు. అయితే ఇవి నటించడం అంత ఈజీ కాదని నటి దివ్య పిళ్ళై స్పష్టం చేసింది. ఎయిర్‌లైన్స్ జాబ్ నుంచి సినిమా రంగంలోకి అడుగుపెట్టిన ఈ మలయాళ బ్యూటీ, తెలుగు ప్రేక్షకులకు 'తగ్గేదేలే' సినిమాలో హీరోయిన్‌గా గుర్తుంది. ఆ సినిమాలో లిప్‌లాక్ సీన్ చేసిన దివ్య, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ అనుభవం గురించి చెప్పింది. తాను మొదటగా మలయాళంలో 'కళాపురుష్' సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్ చేశా. ఫస్ట్ నో చెప్పా చుట్టూ కెమెరాలు, జనం ఉన్నప్పుడు అసౌకర్యంగా అనిపించింది. కానీ దర్శకుడు కట్ చెప్పే వరకు నటించాల్సిందే. ఆ సమయంలో ఏం చేసినా భరించాల్సిందే.. కెమెరా ఆన్ అయిన తర్వాత నటుడు, నటి ఇద్దరూ క్యారెక్టర్‌లో లీనం కావాలి. లిప్‌లాక్ లేదా బెడ్‌సీన్ చేస్తున్నప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా, ఆ ఫీలింగ్ ఫేస్‌లో కనిపించకూడదు. సీన్ పూర్తయ్యేవరకు సహ నటుడు ఏం చేసినా కూల్‌గా ఉండాలి. ఎందుకంటే ప్రేక్షకుడు చూస్తే అది ఫేక్‌గా కాకుండా నేచురల్‌గా కనిపించాలని చెప్పుకొచ్చింది దివ్య. అలాగే, 'నేను గ్లామర్ రోల్స్ చేసినా, స్క్రిప్ట్‌కి తగ్గట్టు చేస్తాను. ఎప్పుడూ లిమిట్స్ దాటను. ప్రేక్షకులు నన్ను నటిగా మాత్రమే చూడాలని కోరుకుంటానని తెలిపింది. కాగా ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో.. కొందరు నెటిజన్లు ఆమె ప్రొఫెషనలిజాన్ని ప్రశంసిస్తుంటే, మరికొందరు ఇలాంటి సీన్స్ అవసరమా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దివ్య ప్రస్తుతం రెండు మలయాళ సినిమాలు, ఒక తెలుగు వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.



# శివలో బాలనటి నేడు యూఎస్‌లో సెటిల్

## ఆనాటి సన్నివేశాన్ని గుర్తు చేసిన ఆర్జీవీ



శివ' సినిమాలోని సైకిల్ ఛేజ్ సీక్వెన్స్ చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. అందులో కనిపించిన బాల నటి సుష్మ ఇప్పుడెలా ఉందో తెలియజేస్తూ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఫొటో పంచుకున్నారు. యూఎస్‌లో ఏఐ, కాగ్నిటివ్ సైన్స్‌లో రీసెర్చ్ చేస్తుందని తెలిపారు. సుష్మ.. నువ్వు సాహసోపేతమైన సన్నివేశాల్లో నటించావ్. ఆ రిస్కీ షాట్‌తో నువ్వు ఎంతగా భయపడ్డావో ఓ దర్శకుడిగా అప్పుడు నాకు తెలియదు. ఇప్పుడు మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరుతున్నా. అంగీకరించు అని ఆమెకు విజ్ఞప్తి చేశారు. హీరో అన్నయ్య కూతురిగా నటించింది సుష్మ. ఆ చిన్నారిని కథానాయకుడు ఆస్పత్రికి తీసుకెళుతుండగా విలన్ల గ్యాంగ్ వెంబడిస్తుంది. ఆ ఛేజ్ సీక్వెన్స్‌ను ఎలాంటి డూప్ లేకుండా షూట్ చేసినట్టు నాగార్జున ఇటీవల తెలిపారు. ఆయన హీరోగా ఆర్జీవీ తెరకెక్కించిన ఈ హిట్ మూవీ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈతరం ప్రేక్షకులను అలరించేందుకు ఈనెల 14న మరోసారి బాక్సాఫీసు ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సుష్మపై పోస్టు పెట్టారు.

## ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి ఫ్రెంచ్ అవార్డు

భారత సినీ రంగానికి మరో గర్వకారణం. ప్రఖ్యాత ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ప్రదానం చేసే అత్యున్నత సత్కారం 'చెవాలియర్' కు ఆయనను ఎంపిక చేసింది. చెన్నైలోని ఫ్రెంచ్ కాన్సులేట్ కార్యాలయంలో గురువారం ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ఆయనకు అందజేయనున్నారు. ఈ సందర్భంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తోట తరణికి అభినందనలు తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో అద్భుతమైన సెట్ డిజైన్‌లతో మాయ చూపించారు. 'నాయకుడు', 'ఇంద్ర', 'దసరథి', 'జనతా గ్యారేజ్', 'తలపతి' వంటి సినిమాల్లో ఆయన సృష్టించిన సెట్లు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి తోట తరణి గారు, అని స్టాలిన్ పేర్కొన్నారు. ఇక ఆయనకు ఇప్పటికే మూడు నేషనల్ అవార్డులు, అనేక రాష్ట్ర అవార్డులు లభించాయి.